ప్రజాశక్తి

మంగళవారం 25 మార్చి 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

మహంతి మార్కెట్‌ను తరలిస్తే ప్రతిఘటిస్తాం



- వ్యాపారులు, కార్మికుల హెచ్చరిక
- ప్రాణత్యాగానికైనా సిద్ధం
- తరతరాలుగా ఇదే వృత్తి ఆధారం
- వందల కుటుంబాలు రోడ్డున పడతాయి
- గతంలో కూడా తరలింపు యత్నాలను అడ్డుకున్నాం

ప్రజాశక్తి - విజయవాడ

తరతరాలుగా వస్తున్న తమ జీవనోపాధిని దెబ్బతీయాలనుకుంటే ఎటువంటి పోరాటానికైనా... చివరకు ప్రాణత్యాగానికైనా సిద్ధమేనని స్థానిక బీసెంట్ రోడ్డులోని మహంతి ఫిష్ మార్కెట్ వ్యాపారులు, కార్మికులు హెచ్చరిస్తున్నారు. విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన మహంతి ఫిష్ మార్కెట్ 1943లో ఏర్పాటైంది. అయితే ప్రస్తుతం ఈ మార్కెట్ నగరం నడిబొడ్డులో ఉంది. వినియోగదారులకు, విక్రయదారులకు, దీనిపై ఆధారపడి జీవించే వందల మంది కార్మికులకు (ఎక్కువ మంది మహిళా కార్మికులు) అందుబాటులో ఉంటోంది. కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతుండగా, లక్షలాది రూపాయలు విఎంసికి అద్దెలు, గుడ్‌విల్ రూపంలో రాబడి వస్తోంది. అటు వ్యాపారులు, ఇటు వినియోగదారులకు అన్ని విధాలుగా అనువుగా ఉండేలా ఈ మార్కెట్‌ను అభివృద్ధి చేయాలనే డిమాండ్ గత కొన్నేళ్లుగా వస్తోంది. ఈ మేరకు ప్రజాప్రతినిధులకు, అధికారులకు మార్కెట్ వ్యాపారులు వినతిపత్రాలు అందజేస్తూ వస్తున్నారు. కానీ మార్కెట్‌ను అభివృద్ధి చేయలేదు. ఈ నేపథ్యంలో చివరకు అధికార పార్టీ రాజకీయ నాయకుల కన్ను దీనిపై పడింది. మంచి ఆదాయ వనరుగా భావించి, మార్కెట్‌ను ఇక్కడి నుంచి తరలించి, అన్ని విధాలుగా భారీ మొత్తంలో లబ్ధిపొందాలని యోచిస్తున్నట్లు వ్యాపారులు అభిప్రాయం వ్యక్తం (మిగతా 2లో)

ప్రజాప్రతినిధి బిగ్ డీల్

బీసెంట్ రోడ్డులోని మహంతి ఫిష్ మార్కెట్‌ను సింగ్‌నగర్‌లోని ఎక్సెల్ ప్లాంట్ వద్దకు తరలింపు వ్యవహారంలో విజయవాడకు చెందిన అధికార పార్టీ ప్రజాప్రతినిధి సంబంధిత హోల్‌సేల్ వ్యాపారులతో కోట్లాది రూపాయల మేర డీల్ కుదుర్చుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై సదరు వ్యాపార వర్గాల్లో పెద్దఎత్తున చర్చ బయలుదేరింది. ఈ మార్కెట్ తరలింపునకు ఇప్పటికే సెంట్రల్ నియోజకవర్గంలో అధికార పార్టీకి చెందిన ఓ ప్రజాప్రతినిధి విజయవాడ నగర పాలక సంస్థ అధికారులతో పావులు కదుపుతున్నట్లుగా, అధికారులపై తీవ్రస్థాయిలో వత్తిడి తెస్తున్నట్లుగా వార్తలు గుప్పుమంటున్నాయి. మహంతి ఫిష్ మార్కెట్ తరలింపు ద్వారా ఆర్థికంగా పలు ప్రయోజనాలున్నట్లు సమాచారం. హోల్‌సేల్ వ్యాపారుల నుండి కోట్లాది రూపాయలు దక్కించుకోవడంతోపాటు ఎక్సెల్‌ప్లాంట్ వద్ద ఏర్పాటు చేసే షాపుల్లో తన అనుయాయులను పెట్టుకోవడం ద్వారానూ, మహంతి మార్కెట్ స్థలాన్ని 'పెద్దలకు' అప్పగించడం ద్వారానూ భారీ స్థాయిలో లబ్ధిపొందవచ్చేనే ఉద్దేశంతో తరలింపు వ్యవహారాన్ని తన భూజాన వేసుకున్నట్లు చెబుతున్నారు.

పేదల సాగులో ఉన్న భూములకు

పట్టాలిచ్చి రిజిస్ట్రేషన్ చేయాలి

ధర్నాలలో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ

ప్రజాశక్తి-ఎ.కొండూరు : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ డిమాండ్ చేశారు. ఎ.కొండూరు మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన సోమవారం ఎ.కొండూరు తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో డి.వి.కృష్ణ మాట్లాడుతూ పాత కొండూరుకు చెందిన దళిత రైతులు 50 ఏళ్లుగా పెద్ద బీడు భూములను సాగు చేసుకుంటున్నా ఇంతవరకు వారికి పట్టాలు మంజూరు చేయలేదన్నారు. కనీసం వారి పేర్లు ఆన్లైన్లో కూడా రావడం లేదని చెప్పారు. దీనివల్ల రైతులకు ప్రభుత్వ పథకాలు అందటంలేదన్నారు. అలాగే కుమ్మరికుంట్ల గ్రామంలో గత 50 ఏళ్లుగా గిరిజన పేద రైతులు 65 ఎకరాల భూమిని సాగుచేసుకుంటున్నారని, వీరికి ప్రభుత్వం డిఫారం పట్టాలు, పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చినా రిజిస్ట్రేషన్ చేయడంలేదన్నారు. తమకు రిజిస్టర్ పట్టాలిచ్చి ఆన్లైన్లో నమోదు చేయాలని పేద గురిజన రైతులు పోరాడుతున్నా అధికారులు, పజాప్రతినిధులు పట్టించుకోవటం లేదన్నారు. రైతుల పక్షాన సిపిఎం నేతృత్వంలో అనేకసార్లు తహశీల్దారు కార్యాలయంలో వినతి పత్రాలిచ్చి ఆందోళనలు చేపట్టినా ఆ సమస్య పరిష్కారానికి చర్యలు (మిగతా 2లో)



ధర్నాలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ తదితరులు

ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్లు సస్పెన్షన్

ప్రజాశక్తి-విజయవాడ: ఉపాధి హామీ చట్టంలో అవకతవకలకు పాల్పడుతున్న ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్లను సస్పెండ్ చేసినట్లు డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ అరవపల్లి రాము ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఆదేశాల మేరకు తిరువూరు మండలం వావిలాల గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ కె.మణిమ్మ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ (ఇజిఎస్) కింద నిబంధనలకు విరుద్ధంగా చనిపోయిన వారి జాబ్ కార్డులో వేరే కుటుంబంలోని వ్యక్తిని నమోదు చేయడం, ఒక కుటుంబానికి ఒకే జాబ్ కార్డు జారీ చేయాల్సి ఉండగా భార్యాభర్తలకు వేర్వేరు జాబ్ కార్డులను జారీ చేయడం, పెళ్లి కాని వారికి కూడా సింగిల్ జాబ్ కార్డును జారీ చేయడం, ప్రభుత్వ ఉద్యోగులకు, ఉద్యోగ విరమణ చేసిన వారికి కూడా జాబ్ కార్డు మంజూరు చేసి పనులను కల్పించడం, గ్రామంలో నివాసం (మిగతా 2లో)

ఉపాధి మేట్ల మాయాజాలం

- రైతులకు అందాల్సిన సొమ్ము పక్కదారి
- చంద్రగూడెంలో 22 మంది మేట్లు తొలగింపు

ప్రజాశక్తి - మైలవరం : ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం మండలం చంద్రగూడెంలో ఉద్యాన పంటల పథకం కింద మంజూరైన సుమారు రూ.15 లక్షలను కొందరు కాజేసినట్లు తెలిసింది. లబ్ధిదారులు కాకుండా మేట్లు వీటిని నొక్కేసినట్లు కొంతమంది రైతులు గుర్తించి ఫిర్యాదు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రాయితీలు ఇస్తోంది. ఇందుకు జాబ్ కార్డు కలిగిన సన్న, చిన్నకారు రైతులు అర్హులు. తోటల పెంపకానికి అయ్యే వ్యవసాయ కార్మికుల (మిగతా 2లో)



ప్రజా సంఘాల నేతల అక్రమ అరెస్టు

- పి.నైనవరంలో ఉద్రిక్తత
- ఇళ్ల స్థలాల కోసం ఐదు రోజులుగా పేదల ఆందోళన

విజయవాడ రూరల్ : ఇళ్ల స్థలాల కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన ఆందోళన చేస్తున్న విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం గ్రామంలో పోలీసుల తీరు కారణంగా ఉద్రిక్తత నెలకొంది. తమకు స్థానిక కుక్కలవాని కుంటలోనే ఇళ్ల స్థలాలివ్వాలని ఐదు రోజులుగా వందలాది నిరుపేద మహిళలు సంఘం అండతో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విషయం విదితమే. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు తమ సమస్యను మరోసారి విన్నవించడానికి సిద్ధమవుతున్న తరుణంలో సోమవారం ఆకస్మికంగా ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు మాతంగి ఆంజనేయులును పోలీసులు అదుపులోకి తీసుకుని విజయవాడ వన్‌టౌన్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. విషయం తెలిసి కలెక్టర్ లక్ష్మీశాను కలవడానికి ఆందోళన కమిటీ వారంతా సన్నద్ధమవుతున్న సమయంలో సట్టు శ్రీనివాసరావు, సురేష్‌లను అక్రమంగా అరెస్టు చేసి వారిని కూడా వన్‌టౌన్ స్టేషన్‌కు తరలించారు. ఆ ముగ్గురినీ సాయంత్రం విడుదల చేశారు. సుమారు మరో పదిమందిపై కూడా వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పెద్ద సంఖ్యలో ఆందోళనకారులు.. ప్రధానంగా మహిళలు కలెక్టర్‌ను 'సమస్యల పరిష్కార వేదిక'లో కలిసి ఇళ్ల సమస్యను, అక్రమ (మిగతా 2లో)



వన్‌టౌన్ పోలీసుస్టేషన్లో ప్రజా సంఘాల నేతలు ఎం.ఆంజనేయులు, ఎస్.శ్రీనివాసరావు, సురేష్

మొదటిపేజీ తరువాయి

ప్రజా సంఘాల నేతల అక్రమ అరెస్టు

అరెస్టులను వివరించారు. ఇరిగేషన్ శాఖ అధికారులతో ఓసారి సంప్రదించి వీలైనంత త్వరలో ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఇరిగేషన్ శాఖ అధికారులను కూడా నాయకులు కలిశారు. కలెక్టర్ నుంచి తమకు ఉత్తర్వులు రాగానే తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు కళావతి, జమున, విజయలక్ష్మి, దావు శ్రీనివాసరావు, కష్ణవేణి, బాజీ, బుజ్జి, లక్ష్మి, కస్తూరి, బూసి దుర్గారావు, మాతంగి దుర్గాప్రసాద్, మాతంగి నాగమల్లేశ్వరరావు, సీహెచ్.రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ప్రజాసంఘాల రాష్ట్ర నాయకురాలు శివ నాగరాణి, ఎన్టీఆర్ జిల్లా నాయకులు కోట కల్యాణ్, ఏ.వెంకటేశ్వరరావు, ఏ కమల, జివి.రంగారెడ్డి తదితరులు కూడా పాల్గొని మద్దతు తెలిపారు. పోలీసుస్టేషన్లో ఉన్న వారిని సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు, నాయకులు సూరిబాబు పరామర్శించారు.

అరెస్టులు గర్హనీయం

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ

ప్రజా సంఘాల నాయకుల అరెస్టును సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ ఒక ప్రకటనలో ఖండించారు. అత్యంత న్యాయ సమ్మతమైన ఇల్లాస్థలాల సమస్యను సున్నితంగా పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. కానీ ప్రశాంతంగా ఉన్న పి.నైనవరం గ్రామంలో అలజడి సష్టించి ఇళ్ల స్థలాల కోసం ప్రజలకు మద్దతుగా నిలిచిన ప్రజా సంఘాల నాయకులు అక్రమంగా అరెస్ట్ చేయడం గర్హనీయమన్నారు. వారిపై అక్రమ కేసులు ఎత్తివేయాలని, ఇళ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పట్టాలిచ్చి రిజిస్ట్రేషన్ చేయాలి

తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. రామచంద్రాపురం గ్రామం వద్ద జాతీయ రహదారి నిర్మాణం పూర్తి చేయకపోవడంతో రోడ్డుపై ఏర్పడిన గుంటల వల్ల వాహనదారులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్లలోకి దుమ్మూధూళి వెళుతోందన్నారు. చీమలపాడు గ్రామం ముత్యాలమ్మ గుట్టపై 30 ఏళ్లుగా పేదలు నివసిస్తున్నారని, కానీ ఆ ప్రాంతానికి విద్యుత్ సరఫరాగానీ, వీధిలైట్లు గానీ లేవని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే పేదలకు మూడు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం... ఆ వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పక్కా గహాలు మంజూరు చేయాలని, గతంలో పేదలు కట్టుకున్న ఇళ్లకు బిల్లులు చెల్లించాలని కోరారు. అన్ని గ్రామాల్లోనూ ప్రధానంగా ఉన్న డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గిట్టుబాటు ధర లేక మిర్చి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని, ఈ నేపథ్యంలో క్వింటా మిర్చికి రూ.25 వేల చొప్పున ఇవ్వాలని రైతు సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయన్నారు. ధర్నా అనంతరం సిపిఎం నేతలు డిప్యూటీ తహశీల్దారు రాజ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పానెం ఆనందరావు, సీనియర్ నాయకులు శెనగల రామకష్ణారెడ్డి, జెట్టి వెంకటేశ్వరరావు, ఆళ్ల అమ్మిరెడ్డి, చిన్న లక్ష్మారెడ్డితోపాటు పంబి వెంకటేశ్వరరావు, రావుల రామకష్ణ, జమలమ్మ, సోమ ఆనందరావు, వేంపాటి వెంకటేశ్వరరావు, బిచ్చ వెంకటేశ్వరరావు, చాపలమడుగు వెంకటేశ్వరరావు, సతీష్, బుజ్జి, కొమ్మ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్లు సస్పెన్షన్

ఉండకుండా వేర్వేరు చోట్ల స్థిర నివాసం ఏర్పరచుకున్న వారికి జాబ్ కార్డులు మంజూరు చేసి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసినట్లు విచారణాధికారి నివేదిక సమర్పించినందున సదరు ఫీల్డ్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఎ.కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ కోట వాణిశ్రీ, చందర్లపాడు మండలం వెలదికొత్తపాలెం గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ మల్లెల్ల సౌజన్య బినామీ, బోగస్ మస్టర్లు వేయడంపై సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

ఉపాధి మేట్ల మాయాజాలం

కూలి ఖర్చును సంబంధిత రైతు జాబ్ కార్డు ద్వారా కార్మికుల పేరుతో జమ చేస్తుంటారు. అయితే రైతులను మోసగించి మస్టర్లలో మాయాజాలం ప్రదర్శించి మేట్లు ఈ మొత్తాన్ని కాజేసినట్లు తెలిసింది. చంద్రగూడెం గ్రామానికి చెందిన 43 మంది రైతులు మల్లె సాగుకు దరఖాస్తు చేసుకున్నారు. వీరు 19.40 ఎకరాల్లో ప్రభుత్వం అందించిన 31,040 మల్లె మొక్కలను నాటారు. ఇందుకుగాను గుంతలు తవ్విన వ్యవసాయ కార్మికులకు ఒక్కో గుంతకు రూ.35 చొప్పున అందించారు. కానీ డబ్బులు జమ చేసే సమయానికి మేట్లు... రైతులకు తెలియకుండానే తమకు అనుకూలంగా ఉన్న వారి పేర్లను మస్టర్లలో రాసి వేలాది రూపాయలను తమ ఖాతాలకు మళ్లించుకున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఆ గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు ఎంపిడిఒకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు విచారణ చేపట్టారు. దీనిపై ఎపిఒను వివరణ కోరగా, చంద్రగూడెంనకు సంబంధించి 22 మంది మేట్లను తొలగించామని తెలిపారు. రైతులకు అందాల్సిన రాయితీ సొమ్ము పక్కదారి పట్టించినట్లు తమ దష్టికి వచ్చిందని, విచారణ చేపట్టి అర్హులైన రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చిన సొమ్మును రికవరీ చేసి ఇస్తామని తెలిపారు.

డయాలసిస్ సెంటర్‌ను పరిశీలించిన సిపిఎం బృందం

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఎన్టీఆర్ జిల్లా ఏకొండూరు మండల కేంద్రంలోని కిడ్నీ డయాలసిస్ సెంటర్‌ను సోమవారం సిపిఎం ప్రతినిధి బందం పరిశీలించింది. అనంతరం డయాలసిస్ సెంటరులో నెలకొన్న సమస్యలపై మాట్లాడింది. ఈ సెంటరులో ప్రస్తుతం మూడు బెడ్లు మాత్రమే ఉన్నాయని, వాటిని ఐదు బెడ్లకు పెంచాలని కోరింది. వారానికి ఒకరోజు మాత్రమే వస్తున్న నెఫ్రాలజిస్ట్ రెండు రోజులు వచ్చేలా చూడాలని, అవసరమైన రోగులకు ఏ.కొండూరు సెంటర్లోనే రక్తం ఎక్కించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని కోరింది. అంబులెన్స్ ఉదయం సమయంలో కూడా వచ్చేలా చూడాలని, తద్వారా రోగులు వేసవిలో ఉదయం వేళ సెంటర్‌కు రావడానికి వీలవుతుందని పేర్కొంది. ఈ బందంలో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కష్ణ, మండల కార్యదర్శి పానెం ఆనందరావు, మండల సీనియర్ నాయకులు జెట్టి వెంకటేశ్వరరావు, విద్యార్థి నాయకులు కుమార్ నాయక్ పాల్గొన్నారు.



రోగులను పరిశీలిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, నాయకులు పి.ఆనందరావు, జెట్టి వెంకటేశ్వరరావు

ప్రతిఘటిస్తాం

చేస్తున్నారు. దీనిని అజిత్‌సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్ ప్రాంతంలోకి తరలిస్తున్నట్లు, ఇందుకుగాను అధికార పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధి రూ.2 కోట్ల మేర డీల్ కుదుర్చుకుని విజయవాడ నగర పాలక సంస్థ అధికారులతో వ్యాపారులపై వత్తిడి చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజాశక్తి పలువురు వ్యాపారులను పలకరించింది.

వందల కుటుంబాల జీవనోపాధి దెబ్బతింటుంది

వై.శ్రీనివాసరావు, రిటైల్ వ్యాపారుల అసోసియేషన్ అధ్యక్షులు



మహంతి ఫిష్‌మార్కెట్‌ను ఆధారం చేసుకొని వందల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఫిష్ మార్కెట్‌ను తరలిస్తే వీరి కుటుంబాలు రోడ్డునపడతాయి. రాజకీయ వత్తిడులతో అధికారులు దీని తరలింపునకు పూనుకుంటే తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుంది. అటు వ్యాపారులు, ఇటు డ్రసింగ్‌చేసే కార్మికులు మూడు తరాల నుంచి ఈ వృత్తినే జీవనోపాధిగా చేసుకొని (వీరిలో అత్యధిక మంది మత్స్యకారులు) పని చేస్తున్నారు. మా అసోసియేషన్లో రిటైల్ సభ్యులు (డ్రసింగ్ చేసే కార్మికులతో కలుపుకొని) 146 మంది ఉన్నారు. మరో 50 మంది వరకు హోల్‌సేల్ వ్యాపారులు ఉన్నారు. ఈ మార్కెట్‌ను ఆధారం చేసుకొని నాలుగైదు వందల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఎక్కడికో మార్కెట్‌ను తరలిస్తే వ్యాపారం దెబ్బతిని, జీవనం కష్టమవుతుంది. 10 రోజుల క్రితం ఎంఎల్ఎ బొండా ఉమా వద్దకు అసోసియేషన్ పరంగా వెళ్లాం. దెబ్బతిన్న షెడ్లను బాగు చేయించాలని కోరాం. అధికారులతో మాట్లాడి చూద్దామని ఎంఎల్ఎ అన్నారు. అలాగే విఎంసి ఇన్చార్జి ఎస్టేట్ అధికారి లత వద్దకూ వెళ్లాం. మీరు కూడా వేరే చోటుకు వెళ్తారా అని ఆమె ప్రశ్నించారు. దీనిని మేమంతా మూకుమ్మడిగా వ్యతిరేకించాం. మినిట్స్ బుక్‌లో సంతకాలు చేయాలని ఎస్టేట్ ఆఫీసర్ కోరినా ఏ ఒక్క వ్యాపారీ సంతకం చేయలేదు. ప్రస్తుతం మార్కెట్ వ్యాపారం సజావుగా లేదు.

మూడు తరాల నుంచి ఇక్కడే

చింతకాయల రమేష్, కె.వెంకన్న, ఫిష్ మార్కెట్ రిటైల్ వ్యాపారులు



మూడు తరాల నుంచి ఇదే వృత్తిని నమ్ముకొని, ఇక్కడే ఉంటున్నాం. రోజుకు నాలుగైదు వేల రూపాయల వ్యాపారం ఉంటుంది. ఆదివారం మాత్రం రూ.10 వేల వరకు ఉంటుంది. షాపుకు రూ.3,720 చొప్పున అద్దె చెల్లిస్తున్నాం. మూడు సంవత్సరాలకు మూడు శాతం చొప్పున అద్దె పెంపు ఉంటుంది. ఇక్కడ వంద మంది మహిళా కార్మికులు చేపల డ్రసింగ్ పని చేస్తుంటారు. హోల్‌సేల్ వ్యాపారులతో పాటు రిటైల్ వ్యాపారులు ఇక్కడ వ్యాపారాలు సాగిస్తున్నారు. నగర శివారుకు పంపితే వ్యాపారం సాగదు. విఎంసి కమిషనర్‌కు ఇటీవల వినతిపత్రం అందించాం. వేరే చోటుకు వెళ్లేది లేదని స్పష్టం చేశాం. ఆయన కూడా సానుకూలంగా స్పందించారు. మార్కెట్ తొలగించాలని చూస్తే తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుంది. గతంలో కూడా ఇదే ప్రయత్నం చేస్తే ప్రతిఘటించాము.

వేరే చోటుకు వెళ్లే ప్రసక్తే లేదు

దేవత్ ప్రకాష్, చికెన్ షాపు వ్యాపారి



ఇక్కడే అంతంత మాత్రంగా ఉన్న వ్యాపారం...ఎక్కడో నగర శివారుకు వెళ్తే బాగుంటుందా? దీని మీద ఆధారపడి ఎంతో మంది జీవిస్తున్నారు. ఆదివారం రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు వ్యాపారం జరుగుతోంది. మిగిలిన రోజుల్లో రూ.10 వేల నుండి రూ.12 వేల వరకు ఉంటుంది. ఏళ్ల తరబడి ఇక్కడే ఉంటున్నాం. రాజకీయ నాయకుల వత్తిడితో అధికారులు తరలించాలనుకుంటే...వెళ్లడానికి ఎవరూ సిద్ధంగా లేరు. ఇక్కడే ఉంటాం. ఎవరి నుంచి వత్తిడి వచ్చినా ఐక్యంగా నిలబడతాం.

ఇక్కడ నుంచి పంపాలనుకుంటే కుదిరే పని కాదు

ఉత్తర రాజ్‌కుమార్, మటన్ వ్యాపారి



2008లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి హయాంలో మార్కెట్‌ను తరలించాలని అధికారులు చేసిన హడావుడికి వ్యతిరేకంగా రెండు వారాలపాటు పోరాడాం. సిపిఎం, ఇతర వామపక్షాలు అండగా నిలిచాయి. ఇప్పుడూ కూడా తరలించాలనుకుంటే ఐక్యంగా వ్యాపారులందరూ తిప్పికొడతారు.

వేరే వ్యాపారం రాదు

వెంకటేశ్వరమ్మ, నాగలక్ష్మీ, పి భవానీ, డ్రసింగ్ కార్మికులు



మా కుటుంబాలు గడవక ఎంతో కొంత డబ్బులు వస్తాయని కష్టమైన పనైనా చేస్తున్నాం. చేపలు డ్రెస్సింగ్ చేస్తే ఆదివారం ఆరేడు వందలు, మామూలు రోజుల్లో మూడు నాలుగు వందల రూపాయలు వస్తాయి. 20 ఏళ్ల నుంచి ఇదే పని చేస్తున్నాం. అమ్మమ్మల దగ్గర నుంచీ ఆదే పనిచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నాం. దుర్వాసన, అనారోగ్యం పాలవుతున్నాం. చేసేది లేక ఇదే పనికి రాక తప్పడం లేదు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ- నాగాయలంక ప్రధాని రహదారిపై సోమవారం గుడివాకవారి పాలెం-వేకనూరు గ్రామాల మధ్య రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో నాగాయలంకకు చెందిన నాగ బాజీ బాబు, అవనిగడ్డకు చెందిన అన్నపురెడ్డి గోపాల్ గాయాల పాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నాగాయలకు చెందిన నాగ బాజీ బాబు అవనిగడ్డ నుండి నాగాయలంక వైపు స్కూటీపై వెళుతుండగా మెడికల్ రిప్రజెంటేటివ్ అన్నపరెడ్డి గోపాల్ నాగాయలంక నుండి అవనిగడ్డ వైపు పల్సర్ ద్విచక్ర వాహనంపై వస్తుండగా వారి ఇరువురు ఎదురెదురుగా ఢీకొనడంతో నాగబాజీ బాబుకు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. అన్నపరెడ్డి గోపాల్కు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని 108 ద్వారా హుటాహుటిన అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ చెప్పారు.

బైక్ ఇవ్వలేదని మేనమామపై దాడి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని పెదకల్లేపల్లి గ్రామంలో మేనమామను బైక్ అడిగితే బైక్ ఇవ్వలేదని మేనల్లుడు దాడి చేసి తీవ్రంగా గాయ పరిచాడు. గ్రామానికి చెందిన కంచర్లపల్లి వెంకటేశ్వరరావుపై మేనల్లుడు అరజా రాహుల్ కత్తితో దాడి చేయగా తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వ రరావును మచిలీపట్నం ప్రభుత్వం వైద్య శాలకు తరలించారు. దాడి చేసిన మేనల్లుడు మచిలీపట్నం మండలం చిన్న యాదర గ్రామానికి చెందిన అరజా రాహుల్ కాగా అతని ఉన్మాద ప్రవర్తనకు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రకటన

మా క్లయింటు మూల్పూరి రామ్మోహన్ గారి కుమారుడు యుగంధర్, R/o. ఆత్కూరు, ఉంగుటూరు మండలం, కృష్ణాజిల్లా గారి తరపున తెలియజేయునది ఏమనగా నా క్లయింటు ఈ క్రింద చూపబడిన ఆస్తులను కొనుగోలు చేయుటకు నిర్ణయించుకున్నారు.

విస్తీర్ణం	R.S.No.	గ్రామం	SRO Limits	ల్యాండ్ యజమాని
1) Ac.0.15	105/2	ఆముదాలపల్లి ఉంగుటూరు మండలం కృష్ణాజిల్లా.	గన్నవరం	దాసరి సుశీల W/o మాధవరావు, R/o ఆముదాపల్లి.
2) Ac.1.50	103/2 104/3	ఆముదాలపల్లి	గన్నవరం	- డిటో-
3) Ac.0.85	105/2	ఆముదాలపల్లి	గన్నవరం	నాగులపల్లి రాజాబెన్‌హర్ S/o మాధవరావు
4) Ac.2.00	104/3	ఆముదాలపల్లి	గన్నవరం	1) పర్వతనేని దుర్గారాణి 2) దాసరి సునీల్ 3) సుంకర సుబ్బారావు H/o Late మణికుమారి
5) Ac.0.50	105/2	ఆముదాలపల్లి	గన్నవరం	పర్వతనేని దుర్గారాణి

ఈ ఆస్తులను మా క్లయింటు కొనుగోలు చేయబోతున్నందున అందుపై (అనగా ఈ భూములపై) ఎవరికైనా ఎట్టి అబ్యంతరాలుగాని, పరిహారాలు గానీ వున్న యెడల ఈ పబ్లికేషన్ వెలువడిన తేదీ నుండి వారం రోజుల లోపు ఈ క్రింది సెల్ నెంబర్‌కు తెలియజేయవలసినదిగా కోరటమైనది.

గన్నవరం.
ది.24-3-2025

జి.రవికుమార్,
ఎస్.టి.జి. నీరజ
అడ్వకేట్స్, గన్నవరం
సెల్ : 9440494917

గ్రామ పంచాయతీ కార్యాలయం, కీసర

కంచికచర్ల మండలం, యస్.టి.ఆర్ జిల్లా

టెండరు ప్రకటన

కంచికచర్ల మండలం కీసర గ్రామ పంచాయితీ కార్యాలయములో ఈ దిగువ షెడ్యూల్ దాఖలా పనులు చేయుటకుగానూ కాంట్రాక్ట్ ఏజెన్సీ పద్ధతిపై సీల్టు టెండర్లను ది.27.03.2025వ తేదీన ఉదయం 11:00 గంటలకు ఈ దిగువ పనులు చేయుటకు పంచాయితీ కార్యదర్శిచే కానీ లేక వారి అనుమతి పొందబడిన వారిచే కానీ తీసుకొనబడి అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షమున మధ్యాహ్నం 01:00 గంటలకు తెరవబడును. మిగతా విషయములు కార్యాలయం పనిచెయు వేళ్ళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నె	పని వివరములు	కాలము	ధరావత్తు
1	మంచినీటి సరఫరా & నిర్వహణ - 1 (ఒక్కరు)	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ.1000
2	వీధి దీపముల నిర్వహణ- 1 (ఒక్కరు).		
3	పారిశుద్య నిర్వహణ - 1 (ఒక్కరు)		

నోట్ 1.గతంలో పనిచేసిన వారికి ముందుగా ప్రాధాన్యత ఇవ్వబడును
2.గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ చేయబడును
3.టెండరు స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏకారణము లేకుండా రద్దు చేయు అధికారము గ్రామ పంచాయితీకి కలదు.

సం॥ పేరం నరసమ్మ
సర్పంచ్,
గ్రామపంచాయితీ - కీసర, కంచికచర్ల (మం)

సం॥ వి.సుబ్రహ్మణ్యం
పంచాయితీ కార్యదర్శి,
గ్రామపంచాయితీ - కీసర, కంచికచర్ల (మం)

టిడ్కో ఇళ్ళు కేటాయించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : టిడ్కో లబ్ధిదారులకు ప్రభుత్వం వెంటనే గహ సముదాయాలు కేటాయించాలని సిపిఎం ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి రాజేష్ అన్నారు. పట్నంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్‌కి అర్జీ అందించారు. పట్టణంలో ప్రధానమైన సమస్యలైన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, డ్రైనేజీ తాగునీరు దోమల బెడద నివారణకు ముందు పిచికారి చేయాలని కోరారు. ప్రభుత్వం లబ్ధిదారులకు ఇళ్ళు కేటాయించక పోవడంతో అద్దె ఇళ్లల్లో నివాసం ఉంటున్నారని అద్దెలు, మరొకపక్క నిత్యవసర సరుకులు ధరలు కరెంట్ చార్జీలు విద్యా వైద్యం వంటి ఖర్చులు ప్రజలు భరించలేకపోతున్నారని నగరపాలక కమిషనర్ దష్టికి తీసుకెళ్లారు. కమిషనర్ పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ టిడ్కో ఇల్లు జూన్ 12వ తేదీన పంపిణీ చేస్తామని చెప్పారు. లబ్ధిదారులకు ఇల్లు కేటాయించిన తరువాతనే బ్యాంకులకు రుణాలను తిరిగి చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గోపాలు కీర్తి, లబ్ధిదారులు కుమారి, కె వెంకటేశ్వరరావు బి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

తిరువూరు నగర పంచాయతీ

ఇ ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

ఆర్.ఓ.సి నెం.679/2016/ఇ1, **తేది: 24-03-2025.**

తిరువూరు నగర పంచాయతీ నందు సాధారణ నిధుల నుండి సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా వాటర్ సప్లయి కొరకు ట్రాక్టర్లు, డ్రైవర్లు సప్లయి చేయుటకు టెండర్లు పిలువడమైనది.

మూడవ కాల్ టెండర్
1) బిడ్ స్వీకరణకు ప్రారంభ తేది : 25-03-2025, సాయంత్రం గం 4:00
2) బిడ్ స్వీకరణకు అఖరి తేది : 28-03-2025, సాయంత్రం గం 4:00

కావున పై వనుల పూర్తి వివరములకు మరియు డౌన్‌లోడ్‌కు www.tender.apeprocurement.gov.in. చూడవచ్చును. అని తెలియజేయడమైనది.

సం॥ కమీషనర్,
తిరువూరు నగర పంచాయతీ.

గ్రామపంచాయతీ కార్యాలయము, కూరాడ

టెండరు ప్రకటన

ఆర్ఓసి నెం. /2025 **తేది : 18-03-2025**

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, కూరాడ గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ నుదహరించిన పనులు ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు అనగా ఒక సం॥ కాలమునకు పనిచేయుటకుగాను ది. 28-03-2025వ తేదీ శుక్రవారం ఉదయం 11-00 గం.ల నుండి 12-00 గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయము వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం.03-00 లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు లేదా హామీపత్రము చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వం వారి షరతులకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనిపేరు	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హామీపత్రము
1.	ట్యాంకు వాచరు ఒక వ్యక్తి సేవలు	ది.01-04-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-లు లేదా హామీపత్రము
2.	వీధి దీపముల నిర్వహణ (ఎలక్ట్రీషియన్) ఒక వ్యక్తి సేవలు	- డిటో-	రూ.1000/-లు లేదా హామీపత్రము
3.	ఆఫీస్ స్వీపర్ ఒక వ్యక్తి సేవలు	- డిటో-	రూ.1000/-లు లేదా హామీపత్రము

1. గతంలో గ్రామ పంచాయతీ లో పని చేసిన వారికి ప్రాధాన్యత.
2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు చేయబడును

సం/- టి.విజయసారథి
ప్రత్యేక అధికారి
గ్రామపంచాయతీ, కూరాడ

సం/- శ్రీమతి జె.ఈశ్వరి కుమారి
సం/- పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, కూరాడ

గ్రామపంచాయతీ కార్యాలయము, విన్నకోట

టెండరు ప్రకటన

ఆర్ఓసి నెం. /2025 **తేది : 18-03-2025**

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, విన్నకోట గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ నుదహరించిన పనులు ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు అనగా ఒక సం॥ కాలమునకు పనిచేయుటకుగాను ది. 28-03-2025వ తేదీ శుక్రవారం ఉదయం 11-00 గం.ల నుండి 12-00 గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయము వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం.03-00 లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు లేదా హామీపత్రము చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వం వారి షరతులకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనిపేరు	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హామీపత్రము
1.	ట్యాంకు వాచరు ఒక వ్యక్తి సేవలు	ది.01-04-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-లు లేదా హామీపత్రము
2.	వీధి దీపముల నిర్వహణ (ఎలక్ట్రీషియన్) ఒక వ్యక్తి సేవలు	- డిటో-	రూ.1000/-లు లేదా హామీపత్రము
3.	మంచినీటి సరఫరా నిర్వహణ (ఫిట్టర్) ఒక వ్యక్తి సేవలు	- డిటో-	రూ.1000/-లు లేదా హామీపత్రము
4.	అటెండర్ ఒక వ్యక్తి సేవలు	- డిటో-	రూ.1000/-లు లేదా హామీపత్రము

1. గతంలో గ్రామ పంచాయతీ లో పని చేసిన వారికి ప్రాధాన్యత.
2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు చేయబడును

సం/- శ్రీ ముత్యాల సాంబయ్య
సర్పంచ్,
గ్రామపంచాయతీ, విన్నకోట

సం/- శ్రీమతి జె.ఈశ్వరి కుమారి
సం/- పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, విన్నకోట.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

నేను చాపరాల వేణుమాధవ్ తండ్రి చాపరాల వెంకటరత్నం డోర్ నెంబర్ 1-32 మెయిన్ రోడ్, పెదపారుపూడి, కృష్ణా జిల్లా. ఈదుల మద్దాలి గ్రామ రి సర్వే నెంబర్ 71/1లో 2.62 ఎకరాల వ్యవసాయ భూమి క్రయ దస్తావేజు నెంబర్ 2640/1983 గల ఒరిజినల్ దస్తావేజు 20-03-2025వ తేదీన ఆటోలో తీసుకొని గుడివాడ వెళ్ళుచుండగా మార్గమధ్యంలో ఒరిజినల్ దస్తావేజు, లింకు దస్తావేజు జిరాక్స్, పట్టాదారు పాస్ పుస్తకం, టైటిల్ డీడ్ ఒరిజినల్స్ ఉన్న కవర్ పోయినది ఎవరికైనా దొరికిన యెడల క్రింది సెల్ నెంబర్ కి ఫోన్ చేసి అప్పగించవలసిందిగా కోరుచున్నాము. **సెల్ నెం. 9030081297**

మహారాజశ్రీ అవనిగడ్డ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో

EA No.91/2024 in E.P. No. /24
in O.S. No. 136/2016

Between
వీరంకి అమర్‌బాబు .... పిటీషనరు / డిహెచ్‌ఆర్
అండ్
కందుల శ్రీనివాసరావు (డైడ్) అండ్ అదర్స్
.... రెస్పాండెంట్స్ / జెడిఆర్స్

రెస్పాండెంట్స్ :
R2 :కందుల పుష్పకుమారి, W/o లేటు శ్రీనివాసరావు
R4 :కందుల భరత్‌సాయి, S/o లేటు శ్రీనివాసరావు
R5 :కందుల శాంభవి D/o లేటు శ్రీనివాసరావు
all are R/o లంకపల్లి, చల్లపల్లి మండలం, కృష్ణాజిల్లా.

మీపై అవనిగడ్డ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో లేటు శ్రీనివాసరావు గారిపై పొందిన డిక్రీ అమలు నిమిత్తంగా మీరు వారికి వారసులు అయినందున పై కోర్టులో పై నెంబరు E.A., L.R. పిటీషన్ దాఖలు చేసినాము. సదరు L.R. పిటీషన్‌పై ఎట్టి అభ్యంతరాలు వున్నను ది. 28-3-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ అభ్యంతరాలు తెలుపగలరు. లేనిచో మీపై గ్రంథములు నడిపించబడును.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

అవనిగడ్డ.
ది.21-3-2025

ఇట్లు
వగ్వాల రవీంద్ర,
న్యాయవాది, అవనిగడ్డ.
సెల్ : 9441519758.

గ్రామ పంచాయతీ కార్యాలయం, గండిగుంట

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 01/టెండర్/2025 **ది. 24-03-2025**

కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం గండిగుంట గ్రామ పంచాయతీ నందు 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా ది. 01-04-2025 నుండి 31-03-2026 వరకు ఈ దిగువ షెడ్యూల్ చూపిన ప్రకారం కాంట్రాక్టు ఏజన్సీ పద్ధతిపై 30 మంది పనివాళ్ళను సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ది. 29-3-2025 తేదీ శనివారం ఉదయం 11-30 గం.ల నుండి మధ్యాహ్నం 1.00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి గారిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 2-00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లలో పాల్గొనదలచిన వారు నిర్ణయించిన ధరావత్తు చెల్లించి పాల్గొనవచ్చును. ప్రభుత్వము వారి షరతులకు లోబడి టెండరుల దాఖలు చేయవలెను. టెండర్ల షెడ్యూల్ మరియు మిగిలిన వివరములు పంచాయతీ కార్యాలయ పనివేళలలో తెలుసుకొనవచ్చును. టెండర్లు రద్దు పరచుటకు లేదా అనుమతించుటకు పంచాయతీ కార్యదర్శికి అధికారము కలదు.

వ .నెం	పని వివరం	పనివార్ల సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1.	రోజువారి పారిశుధ్య పనులు నిర్వహణ	21	01-04-2025 నుండి 31-03-2026 వరకు (1 సం॥ కాలము)	రూ. 5,000/-
2.	రక్షిత మంచినీటి సరఫరా నిర్వహణ	5		
3.	వీధిలైట్లు రిపేరు నిర్వహణ	1		
4.	పైపులైన్లు రిపేర్లు - ఫిట్టరు పనులకు	1		
5.	చెత్త ట్రాక్టర్ మరియు వ్యాన్ డ్రైవర్లు	2		
	మొత్తము	30 మంది		

గమనిక : 1) పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీకి సంబంధించిన అన్ని పనులు చేయుటకు పనివారు అంగీకారం తెలుపవలెను. 2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పైకము చెల్లించబడును. ఆలస్యమునకు ఎటువంటి ముదరా ఇవ్వబడదు. 3) గతంలో ఈ గ్రామపంచాయతీకి సప్లయ్ చేసిన ఏజన్సీ వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 4) టెండర్లు తిరస్కరించుటకుగాని, ఆమోదించుటకుగాని పంచాయతీ కార్యదర్శికి అధికారము కలదు. 5) సంబంధిత అధికారుల నుండి అనుమతి పొందిన తదుపరి పేమెంట్ చేయబడును. 6) పారిశుధ్య కార్మికులు రోజుకి 8 గంటలు పనిచేయవలెను. 7) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పనివారలకు అదనపు సౌకర్యములు కల్పించబడును.

సం// గెత్తం అనుపమ
సర్పంచ్
గ్రామ పంచాయతీ, గండిగుంట

సం // సి.కుమారరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, గండిగుంట

గ్రామ పంచాయతీ కార్యాలయం - పెద్దవరం

నందిగామ మండలం, ఎన్టీఆర్ జిల్లా.

ఆర్ఓసి.నెం.. **తేదీ. 22.3.2025.**

టెండర్ ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం పెద్దవరం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు 2025-26 సం. నకు కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను ది. 29.3.2025 వ తేదీన ఉదయం 10.30 గం. లకు సీల్డు టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు మధ్యాహ్నం గం. 12.30.ని.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. పూర్తి వివరాలు ఆఫీసు పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

కాలపరిమితి ది.01.4.2025 నుండి ది. 31.3.2026 వరకు

వ. నెం.	వివరము	ధరావత్తు
1.	పారిశుద్ధ్య పనుల నిర్వహణ.. 2 - ఇద్దరు	రూ. 2000/-
2.	వీధి, విద్యుత్ దీపాల నిర్వహణ .2 - ఇద్దరు	రూ. 2000/-
3.	మంచీనీటి నిర్వహణ-2 - ఇద్దరు	రూ.2000/-

గమనిక: 1. గతంలో గ్రామ పంచాయతీ లో పని చేసిన వారికి ప్రాధాన్యత.
2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు చేయబడును
3.టెండర్లు నిర్వహణ లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయతీ కి పూర్తి అధికారం కలదు.
4.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీ కి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ బాణావత్ దేవిలి
సర్పంచ్, పెద్దవరం

సం॥టి.బి.ఎన్.జనార్ధన్‌కుమార్
పంచాయతీ కార్యదర్శి, పెద్దవరం

ప్రజాస్వామ్య పద్ధతిలోనే కౌన్సిల్ జరగాలి

రక్షిత మంచినీటిని సరఫరా చేయాలి : కౌన్సిల్ అజెండాపై సిపిఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశంలో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరిపి, సమస్యలు పరిష్కార దిశగా కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించాలని, లేనట్లయితే అటు కౌన్సిల్ లోపల, వెలుపల సిపిఎం పోరాడుతుందని ఆ పార్టీ ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు అన్నారు. నగరపాలక సంస్థలోని తన చాంబర్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కౌన్సిల్ అజెండా, దానిలో పేర్కొన్న పలు ప్రజావ్యతిరేక అంశాలపై మాట్లాడారు. విఎంసి సొమ్మును పలువురు కాంట్రాక్టర్లకు దోచిపెట్టే నిర్ణయాలు స్పీడుగా జరిగిపోతున్నాయని, ఇటువంటి నిర్ణయాలపై సమగ్రమైన చర్చ, పరిశీలన, విచారణ కౌన్సిల్ వేదికగా జరగాల్సి ఉందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం బాటలోనే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ తొమ్మిది మాసాల కాలంలో నడుస్తూ, ప్రజలకు భారమైన గత ప్రభుత్వ నిర్ణయాలను అమలు పరుస్తున్నారని అన్నారు. పట్టణాలు, నగరాల్లో గతంలో అమలులో ఉన్న అద్దె విలువ ఆధారిత పన్ను స్థానంలో కేంద్రంలోని మోడీ బాటలో నడిచిన గత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం జీఓ నెంబర్ 198ని తీసుకొచ్చి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని తీసుకొచ్చి, ప్రతి ఏటా 15 శాతం పన్ను పెంపును అమలు చేశారని గుర్తు చేశారు. విజయవాడ నగరం పరిధిలో జక్కంపూడి, వాంబేకాలనీ, విద్యాధరపురం తదితర ప్రాంతాల్లో నిర్మించిన టిడ్కో, జెఎన్ఎన్‌యుఆర్ఎం గృహాలను సంబంధిత లబ్దిదారులకు ఏళ్ల తరబడి కేటాయింపులు చేయక, ఆ గృహాలు మొత్తం దెబ్బతింటున్నాయని అన్నారు. టిడ్కో గృహాల లబ్దిదారుల నుంచి రూ. 25 వేల నుంచి లక్ష వరకు కూడా ప్రభుత్వం వసూలు చేసిందని, అప్పులు చేసి తీసుకొచ్చిన ఆ డబ్బును తీర్చలేక, వడ్డీలుచెల్లించలేక పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఆ గృహాలను పంపిణీ చేసే విధంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేందుకు కౌన్సిల్ తీర్మానం చేయాలని కోరారు. శివారు కాలనీలతో పాటు కృష్ణలంక, ఇతర నగర వ్యాప్తంగా రక్షిత మంచినీటిని సరఫరా చేయాలని కోరారు. విజయవాడ నగరంలో హాకర్స్/చిరు వ్యాపారుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, పలువురు ప్రజాప్రతినిధులు వారి స్వలాభం కోసం, కోట్లు గడించడానికి పోటీగా కొత్తగా హాకర్స్‌ను తీసుకొచ్చి...వారిలో ఎన్నడూ లేని అలజడిని సృష్టిస్తున్నారని అన్నారు. దీనిపై కౌన్సిల్ చర్చించి, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకనుగుణంగా హాకర్స్/ చిరు వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీయకుండా, రక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అర్హులయిన వారందరికీ సామాజిక పెన్షన్లను మంజూరుచేయాలని కోరారు. శ్రీ విఘ్నేశ్వర కన్‌స్ట్రక్షన్ ప్రయివేటు సంస్థ చేసిన వర్క్సుకు ఒరిజనల్ ఎస్టిమేషన్ కన్నా అదనంగా వేసి, కోట్లాది రూపాయలు దోచిపెట్టేందుకు విఎంసి ఆఫీసు నుంచి ప్రతిపాదన తీసుకొచ్చిన దానిపై కౌన్సిల్‌లో విచారించాలని కోరారు. విఎంసిలో ఆరుగాలం కష్టించి పని చేసే కార్మికులకు పది రూపాయలు వేతనం పెంచడానికి చేతులు రాని పాలకపక్షానికి కార్పొరేటర్లకు రూ. 64 లక్షలు ఖర్చు చేసి ల్యాప్‌ట్యాప్‌లు కొనుగోలు చేసిన అంశాన్ని సిపిఎం వ్యతిరేకిస్తుందని, ప్రజల తరుపున పని చేసేందుకు వచ్చిన కార్పొరేటర్లకు ప్రజాధనాన్ని స్వాహా చేసే అర్హత లేదని, అయినా ఏకపక్షంగా భారీ మొత్తంలో ఖర్చుచేసి కార్పొరేటర్లకు ల్యాప్‌ట్యాప్‌లు ఇవ్వడం దారుణమన్నారు. ల్యాప్‌ట్యాప్‌ను తిరస్కరిస్తూ నగర కమిషనర్‌కు తాను వినతిపత్రం మంగళవారం అందజేశామన్నారు.



కవి రఘునందన్‌కు సత్కారం

ప్రజాశక్తి - తిరువూరు : ప్రముఖ కవి, తిరువూరు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి, అరసం జిల్లా కార్యదర్శి రేపాక రఘునందన్‌కు ఆదివారం రాత్రి విజయవాడ ఘంటసాల సంగీత కళాశాలలో ఘన సత్కారం జరిగింది. గజల్ చారిటబుల్ ట్రస్ట్, సేవ్ టెంపుల్స్ భారత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో పాల్గొని కవితాగానం చేసినందుకు రఘునందన్‌కు ఈ సత్కారం లభించింది. శాసన సభ్యుడు మండలి బుద్ధప్రసాద్, కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, నవమల్లె తీగ ఎడిటర్ కలిమిశ్రీ, సాంస్కృతిక బంధు వేముల హజరత్తయ్య గుప్తా తదితరులు రఘునందన్‌ను శాలువాలతో సత్కరించి సర్టిఫికెట్, జ్ఞాపికను బహుకరించారు. తిరువూరు రచయితల సంఘం అధ్యక్షురాలు ఉయ్యూరు అనసూయ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

సునీత విలియమ్స్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ప్రఖ్యాత వ్యోమగామి సునీతా విలియమ్స్ జీవిత చరిత్రను పాఠశాల, కళాశాల స్థాయిలో పాఠ్యాంశాల్లో ఒక పాఠంగా చేర్చాలనీ కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు ఈమెయిల్, వాట్సాప్ ద్వారా తెలియజేసినట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సునీతా విలియమ్స్ తన మూలాల నుండి అంతరిక్ష పరిశోధనలో సాధించిన విజయాల వరకు ఆమె చేసిన అద్భుతమైన ప్రయాణం, సంకల్పం, కృషి, అభిరుచికి ప్రకాశవంతమైన ఉదాహరణగా పనిచేస్తుందనీ, ఆమె కథ విద్యార్థులను ముఖ్యంగా యువతులను సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం (స్టీమ్)లో కెరీర్‌లను కొనసాగించడానికి ప్రేరేపిస్తుందన్నారు.

ఇసుక లారీలు స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని ముక్త్యాల గ్రామం మీదుగా తెలంగాణకు తరలిస్తున్న రెండు లారీలను చిల్లకల్లు ఎస్ఐ టి సాయి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పట్టుకున్నారు. ఈ లారీలు నందిగామ తాలూకా కాసరాబాద్ నుండి తెలంగాణకు వయా దొండపాడుకు రవాణా చేస్తుండగా పట్టుకున్నారు. పట్టుబడ్డ లారీలను సీజ్ చేసి చిల్లకల్లు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.



గ్రంథాలయానికి విరాళం

విజయవాడ : విజయవాడలో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయానికి ఆఫీస్ టేబుల్‌ను, తాగునీటి కోసం మోటార్‌ను విరాళంగా దాతలు అందజేసినట్లు గ్రంథాలయ అధికారి కె.రమాదేవి తెలిపారు. ఆఫీసులో ఉపయోగించుకొనేందుకు గోద్రెజ్ ఐరన్ సేఫ్, కార్యాలయ అవసరార్థం ఆఫీస్ టేబుల్‌ను, మంచినీళ్లను వాటర్ ట్యాంకునకు ఎక్కించేందుకు ఉపయోగపడు లక్ష్మి కంపెనీ మోటర్‌ను విరాళంగా ఇచ్చారని తెలిపారు. దాతలు తమ పేర్లు చెప్పేందుకు సుముఖత చూపలేదని రూ.15 వేల విలువైన సొమ్ముతో ఈ వస్తువులను అందజేశారని ఆనందం వ్యక్తం చేశారు. ఠాగూర్ గ్రంథాలయానికి ఉపయోగపడు వస్తువులను బహుమతిగా ఇచ్చిన దాతలను గ్రంథాలయ అధికారి రమాదేవి, సిబ్బంది జి.ఉమారాణి, రమేష్, ధనలక్ష్మి, రాంబాబు, కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



గ్రంథాలయానికి విరాళమిస్తున్న దాతలు

వైన్‌షాపు తొలగించాలని వినతి

ప్రజాశక్తి - విస్సన్నపేట : విసన్నపేట మండల కేంద్రంలో స్థానిక ఎ.కొండూరు రోడ్లో గల సిద్ధార్థ స్కూల్ సమీపంలో నివాస ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని వెంటనే తీసివేయాలని విద్యార్థులకు స్థానికులకు రక్షణ భద్రత కల్పించాలని సిపిఎం మండల కమిటీ తిరువూరు ఎక్సైజ్ సిఐ కార్యాలయంలో, విస్సన్నపేట మండల తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మాట్లాడుతూ మద్యం దుకాణ ప్రారంభ దశలోనే విద్యార్థులు స్థానికులతో కలిసి దానిని అడ్డుకునే దిశగా నిరసన కార్యక్రమం చేపట్టామని అయినప్పటికీ సంబంధిత మద్యం దుకాణ యాజమాన్యంగాని సంబంధిత అధికారులు గానీ దుకాణ ఏర్పాటును నిలుపుదల చేయలేదని అన్నారు. ఈ సందర్భగా స్థానికులతో విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో అభ్యంతరం తెలుపుతూ సంతకాల సేకరణ చేసి సోమవారం తిరువూరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణికి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మద్యంషాపు తొలగించని క్రమంలో ఆందోళన చేపడతామని నాగరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం, సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, మహిళా సంఘం విసన్నపేట మండల అధ్యక్షురాలు వి.రంగరాణి పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మాదక ద్రవ్యాల నివారణపై ర్యాలీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐలు ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని మార్కెట్ యార్డ్ నుండి ప్రారంభమై కమల సెంటర్, ఎన్టీఆర్ సర్కిల్ వరకు కళాశాల విద్యార్థులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, వివిధ ప్రజాసంఘాల నాయకులతో ఈ ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉక్కు కళా వేదికలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్ ప్రణయ్ తేజ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముందు భగత్ సింగ్ చిత్రపటానికి ట్రైనీ ఐపిఎస్ అధికారిని మనిషా రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మనిషా రెడ్డి, ఐద్వా నాయకులు ఎస్.నాగమణి, విశ్వ భారతి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జల్లా తిరుపతిరావు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారినపడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట సిఐ పి.వెంకటేశ్వరరావు, చిల్లకల్లు ఎస్ఐ టి.సూర్య శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్, ఆలీ, ప్రజా సంఘాల నాయకులు ఎం.సోమేశ్వరరావు, కె.లింగారావు, షేక్ గౌస్‌మియా, కె.శ్రీనివాస్, దంతాల నరేంద్ర, కాకనబోయిన వెంకటేశ్వరరావు, కోటా రవికుమార్, షేక్ మీరా సాహెబ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు, వివద్యార్థులు

ప్రభుత్వాస్పత్రి కార్మికుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో గల ప్రభుత్వ హాస్పిటల్‌లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న 3 నెలల జీతం ఇవ్వాలని, ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్‌కు సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో కార్మికులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ పనిభారంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. హాస్పటల్ విస్తీర్ణం, శానిటేషన్ వర్కర్లకు పని భారం ఎక్కువైందని, ప్రస్తుతం సామజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసేందుకు ఇప్పుడున్న వారి కాకుండా ఇంకా అదనంగా సిబ్బంది అవసరం ఉంది కానీ తక్కువ మందితో పని చేయిస్తున్నారు. తక్షణమే ఖాళీగా ఉన్న వాటికి కూడా శానిటేషన్ వర్కర్స్‌ని నియమించాలనీ, వర్కర్స్‌కు కాంట్రాక్టర్ పి.ఎఫ్ జమ చేయడం లేదని, ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న పీఎఫ్‌ను తక్షణమే జమ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 20 వేలు ఇవ్వాలి, ఇఎస్ఐ హాస్పటల్‌కి వైద్యం కోసం వెళ్తే చూడటం లేదని ఇఎస్ఐ వైద్య సౌకర్యం అమలయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎస్‌కె గౌస్‌మియా, మండల నాయకులు సోమోజు రామనాథం, ప్రభుత్వ హాస్పిటల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేసిన కార్మికులు, సిఐటియు నాయకులు

దుండగులను అరెస్ట్ చేయాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన దుండగులను కఠినంగా వెంటనే శిక్షించాలని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాల వేసి, నిరసన వ్యక్తం చేశారు. **గంపలగూడెం :** గంపలగూడెం మండలం ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న బిఆర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ విగ్రహాల సెంటర్‌లో జరిగిన ఈ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లవరపు కుటుంబరావు, కొంగల మోజెస్, కోట దాసు, మోదుగు డేనియల్, ఇనుపనూరి శంకర్రావు, శంకరాచారి, కోల వాసు తదితరులున్నారు.

సామాజిక భవనం నిర్మించాలి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండల కేంద్రంలో గల ఎస్సీ ఏరియాలో సామాజిక భవన నిర్మాణం చేపట్టాలని కోరుతూ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల ప్రజా వేదికలో టిఎన్‌టియు మండల అధ్యక్షులు చాట్ల బాబూరావు వినతిపత్రం అందజేశారు. ఎండిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రమణకు వినతిపత్రం అందజేశారు.

కెజిబివిలో దరఖాస్తులు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండల పరిధిలోని రంగాపురం కస్తూరిబాయి గాంధీ బాలికల విద్యాల యంలో 2025-26 విద్యా సంవత్సరానికి ఆరో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, 7,8,9 తరగతిలో మిగులు సీట్లు భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఆహ్వాని స్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ ఎం.శ్యామల తెలి పారు. ఆసక్తి గల విద్యా ర్థులు ఆన్‌లైన్‌లో మాత్రమే ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

బెల్టు షాపులు నియంత్రించాలి

ప్రజాశక్తి - జి.కొండూరు : గ్రామాల్లో ఎక్కడ చూసినా మద్యం ఏరులై పారుతుందని మైలవరం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు నడుస్తున్నాయని జనసేన నాయకులు పులిపాక ప్రకాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జి.కొండూరులోని ఆయన నివాసంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొన్ని మద్యం బాటిల్‌పై ధర తగ్గించటం వల్ల పేద మధ్య తరగతి కార్మికులు మునుపటి కంటే ఎక్కువ మద్యం సేవిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో మండల ప్రధాన కేంద్రంలో ఒకటి రెండు మద్యం షాపులు ఉండేవని అక్కడక్కడ మాత్రమే బెల్ట్ షాపులు నడిచేవని అన్నారు.

పీడితుల ఉద్ధరణకు జీవితం అంకితం

• నేడు గుంటూరు బాపనయ్య 47వ వర్ధంతి



తన యావజ్జీవితమూ పీడిత ప్రజా ఉద్ధరణకూ, విప్లవ సాధనకూ అంకితం చేసిన నేత గుంటూరు బాపనయ్య. నీతికీ, నిజాయితీకీ, రుజువర్తనకూ, ప్రజాసేవకూ ఆయన మారుపేరుగా నిలిచారు. అన్ని రకాల విపక్షనూ అధిగమించి సామ్యవాద సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన బాపనయ్య నిరంతరం ఉద్యమబాటలోనే గడిపారు. ప్రజల కోసం కష్టాలు పడ్డారు. పోలీసులు లాఠీలతో కుళ్లబొడిచినా, గుర్రాలతో తొక్కించినా, జైలు శిక్షలు అనుభవించినా ఏనాడూ తానెంచుకున్న పోరాట బాటను వీడలేదు. మూడుసార్లు ఎంఎల్‌ఏగా, ఒకసారి ఎంఎల్‌సిగా పనిచేసినా ఆయన జీవితం నిరుపేదగానే సాగింది. చాలామందికి పదవి అలంకారప్రాయమైతే, పదవికే ఆయన అలంకారం అయ్యారు. బాపనయ్య కృష్ణాజిల్లా మోపిదేవి మండలం నాగాయతిప్పలో ఓ నిరుపేద దళిత వ్యవసాయ కార్మిక కుటుంబంలో 1919లో జన్మించారు. తల్లిదండ్రులు సోమమ్మ, రామస్వామి. మాకినేని బసవపున్నయ్య స్ఫూర్తి ఆయనను కమ్యూనిస్టు పార్టీవైపు ఆకర్షింపచేసింది. కుల పీడనకు వ్యతిరేకంగానూ, సామాజిక న్యాయం సాధనకూ పోరాడుతున్న ఎర్రజెండాను బాపనయ్య దళితవాడలన్నింటా ఎగుర వేశారు. దళితుల సామాజిక, ఆర్థిక, సమానత్వం కోసం పోరాడారు. కాకినాడ పిఠాపురం కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతూ 1938 నుంచి విద్యార్థి ఉద్యమంలో పనిచేశారు. తరువాత 1940లో చదువు పూర్తయ్యాక స్వగ్రామం చేరి కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం స్వీకరించారు. దివి తాలూకాలో చల్లపల్లి నారాయణరావుతో కలిసి వ్యవసాయ కార్మికసంఘాన్ని ఏర్పరిచారు. 1941 జూన్‌లో వెంట్రప్రగడలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా ప్రథమ మహాసభలో కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1942 నుంచి చల్లపల్లి జమీందారుకు వ్యతిరేకంగా మంగళాపురంలో ముదిరాజులకే బంజరు చెందేటట్లు సాగిన పోరాటానికి చండ్ర రాజేశ్వరరావు, చల్లపల్లి నారాయణ రావుతోపాటు నాయకత్వం వహించారు. ఆ పోరాటంలో లాఠీ దెబ్బలు తిన్నారు. గుర్రాలతో తొక్కించ బడ్డారు. 1946లో 17 వేల ఎకరాల చల్లపల్లి జమీందారీ భూముల్లో 'గట్ల ఉద్యమానికి' కృషి చేశారు. 1947లో రాష్ట్రవ్యాప్తంగా పాలేర్ల జీతాల పెంపుదలకూ, పని గంటల తగ్గింపు కోసం జరిగిన పోరాటానికి నాయకత్వం వహించారు. 1948లో జమీందారీ విధానం రద్దు, దున్నేవాడికే భూమి కోసం ఉవ్వెత్తున సాగిన పోరాటాల తరువాతనే భూ సంస్కరణల చట్టాలు, బంజరు భూములను పేదలకు పంచే ఎసైన్‌మెంట్ చట్టాలు, పేదలకు నివేశనా స్థలాలు పంచే భూ సేకరణ చట్టాలు వచ్చాయి. ఆ సందర్భంగా ప్రభుత్వం బాపనయ్యను అరెస్టు చేసి రాజమండ్రి, కడలూరు జైళ్లలో 1951 వరకూ నిర్బంధించింది. 1962లో చైనా–భారత్ యుద్ధ సమయంలో అరెస్టు చేయబడి ఏడాదిపాటు డిటెయిన్ చేయబడ్డారు. 1964లో కమ్యూనిస్టు ఉద్యమంలో చీలిక సందర్భంగా మితవాదాన్ని ఎదిరించి సిపిఎం వైపుకు వచ్చిన 32 మంది జాతీయ కౌన్సిల్ సభ్యుల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి సుందరయ్య, బసవపున్నయ్య, మోటూరు హనుమం తరావు, నండూరి ప్రసాదరావు, బాపనయ్య ఉన్నారు. సిపిఎం ఆవిర్భావాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం వాళ్లను 1964 నుంచి 1966 వరకూ హైదరాబాద్ సెంట్రల్ జైలులో ఉంచింది. 1967లో పార్టీలో నక్సలైట్ విచ్ఛిన్నాన్ని ఎదురించారు. కష్టజీవులను సిపిఎం వెనుక నిలిపారు. అత్యవసర పరిస్థితి కాలంలో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ప్రజాఉద్యమాలపై జరిపిన దమనకాండనూ, నక్సలైట్ల పేరుతో వందలాది మంది యువకుల కాల్చివేతనూ, ఆ తరువాత జరిగిన హత్యాకాండనూ ప్రజల దృష్టికి తీసుకురావడానికి, భార్గవ కమిషన్‌ను వేయించడానికి సుందరయ్యతో కలిసి బాపనయ్య ఎంతగానో కృషి చేశారు. 1977 నవంబర్ 19న వచ్చిన ఉప్పెనలో దివిసీమలో 10 వేల మంది చనిపోయినప్పుడు సుందరయ్య, బసవపున్నయ్య, జ్యోతిబసుల సహకారంతో పార్టీ ఆధ్వర్యంలో కోడూరు, నాగాయలంక, బందరు శారదానగర్‌లలో రెండు నెలలపాటు అవిశ్రాంతంగా సహాయ పునరావాస కార్యక్రమాలను నిర్వహించారు. పార్టీలో ఆయన పలు బాధ్యతలు నిర్వహించారు.

1943 నుంచి 1945 వరకూ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడుగా, 1945 నుంచి 1962 వరకూ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, 1958 నుంచి 1964 వరకూ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఉన్నారు. 1964 నుంచి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా పనిచేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గానూ, కార్యదర్శిగానూ చివరివరకూ పనిచేశారు. 1952, 1962, 1978లలో శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు. 1968–1972 వరకూ శాసనమండలి సభ్యులుగా పనిచేశారు. శాసనసభ్యుడిగా, శాసనమండలి సభ్యుడిగా వచ్చిన జీతాలను పార్టీకి ఇచ్చివేశారు. పార్టీ ఇచ్చే కొద్దిపాటి అలవెన్సుతోనే జీవితాన్ని గడిపారు. అవిశ్రాంత పోరాట యోధుడు బాపనయ్య తన 58వ ఏట 1978 మార్చి 25 రాత్రి హైదరాబాద్‌లో వైద్య చికిత్స పొందుతూ కన్నుమూశారు.

- యద్దనపూడి మధు, - సిపిఎం కృష్ణాజిల్లా నాయకులు

28న అవనిగడ్డలో జాబ్‌మేళా : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకుఈ నెల 28.న శుక్రవారం అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి కె.బాలాజీ ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళాలో, ముత్తూట్ మనీ లిమిటెడ్, కెఎల్ గ్రూప్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి. విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలిపారు.ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజి పూర్తిచేసిన 19 నుండి 30 సంవత్సరాల లోపు వారు అర్హులని, మరిన్ని వివరాలకు 63006 18985, 79955 34572 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

అపరాల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి : ఆంధ్ర ప్రదేశ్ మార్క్‌ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో చల్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆవరణలో అపరాలు ప్రభుత్వ కనీస మద్దతు ధర కొనుగోలు కేంద్రాన్ని సోమవారం కార్యదర్శి తోట కష్ణారావు రైతులతో కలిసి ప్రారంభించారు. పెసలు మద్దతు ధర క్వింటాలుకు 8682 గాను, మినుము మద్దతు ధర 7400గాను నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కిషోర్, వేముల సాయిబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం మండలంలో రబీ 2024–25 సీజన్లో మినుము, పెసర కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని మండల వ్యవసాయ అధికారి వై. రజని సోమవారం తెలిపారు. ప్రభుత్వం మద్దతు ధర మినుము పంటకు క్వింటాల్ కు రూ 7400, పెసరకు క్వింటాల్ రూ 8682 నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే మండలంలోని కేసరపల్లి ఆర్ఎస్‌కెలో అపరాలు కొనుగోలు చేస్తామన్నారు.

పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : పాఠశాలల్లో విద్యార్థులకు విద్యతో పాటు మౌలిక వసతులు కూడా ముఖ్యమని అవనిగడ్డ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రవితేజ సూచించారు. విజ్ఞాన్ విహార్ పాఠశాలలో హైదరాబాద్ జయప్రద ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటుచేసిన 250 లీటర్ల ఆర్వో వాటర్ ప్లాంట్ ప్యూరిఫై వాటర్‌ను సోమవారం రవితేజ ప్రారంభించారు. పాఠశాల ప్రిన్సిపాల్ నాగ సూర్య తేజ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పాఠశాల ఉపాధ్యా యులు సిబ్బంది పాల్గొన్నారు

టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : ప్రపంచంలోనే మొట్ట మొదటి సారిగా పార్టీ సభ్యత్వాన్ని ప్రవేశ పెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కష్ణ ప్రసాద్ అన్నారు.సోమవారం పెడన తెలుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులను నాయకులకు, యూనిట్ ఇంచార్జ్ లకు, బూత్ ఇంచార్జ్‌లకు పంపిణీ చేశారు. వివిధ హోదాల్లో వున్న నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు చెత్త నుండి సంపద తయారు చేయు కేంద్రాన్ని గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో టీ విజయ సారధి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకు తగు సూచనలు, సలహాలు అందించారు. గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త విడివిడిగా ఇళ్ళ నుండి సేకరించేందుకు పంచాయతీ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న డస్ట్ బిన్లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామ కార్యదర్శి ఏజీఎల్ నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

బోదె ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం చిరువోలు మగతలంక గ్రామస్తులు సోమవారం మోపిదేవి తహసిల్దార్ మేడపాటి శ్రీవిద్యకు బోదె ఆక్రమణపై ఫిర్యాదు చేశారు. మేరకనపల్లి గ్రామరెవెన్యూ పరిధిలో చల్లపల్లి రాజా సీలింగ్ ల్యాండ్ బోదె ఆక్రమణకు గురి అయిందని గురువిందపల్లి వెంకటేశ్వరరావు మద్దాల వెంకటేశ్వరరావు బొంతు దయాకర్ గురువిందపల్లి గోపి నూకల పిచ్చియ మద్దాల మణి తదితరులు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

• కెయు విసి రాంజీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : విద్యార్థులు సేవా దక్పథాన్ని అలవర్చుకొని వారి విజ్ఞానాన్ని సమాజానికి చేయూతనందించాలని మచిలీపట్నం కష్ణా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే. రాంజీ కోరారు. స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో 15వ వార్షికోత్సవ సంబరాలు సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మాట్లాడుతూ దేశంలో ఇప్పుడు అన్ని రంగాలలో డిజిటల్ ఆటోమేషన్ వైపు అడుగులు వేస్తుందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్, ఇతర డిజిటల్ టూల్స్ పై అవగాహన పెంచుకోవాలని కోరారు. తొలుత జ్యోతి ప్రజ్వలం అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు వార్షిక నివేదికను వినిపించారు. పూర్వ విద్యార్థి ఎస్ సాయినాథ్ జ్ఞాపకార్థంగా వారి తల్లిదండ్రులు బి ఫార్మసీ నాలుగు సంవత్సరాల ఎకడమిక్ టాపర్ ఎం నమితకి పదివేల రూపాయల నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని, కళాశాల కో సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ వల్లూరు పల్లి రామకష్ణ, కళాశాల అధ్యక్షులు వి. సుబ్బారావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌జి ఈ సి కళాశాల నుండి డాక్టర్ పి రవీంద్రబాబు, ప్రిన్సిపల్ డాక్టర్ పి కరుణ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి కోదండరామారావు, డాక్టర్ ఎం కామరాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాలు అందిస్తున్న దృశ్యం

వృద్ధులకు ఒఆర్ఎస్ డ్రింక్‌లు పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు : మన సేవక్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మండలంలోని వెన్నూతల, తుట్టగుంట గ్రామాలలో గల 160 మంది వృద్ధులకు వేసవి తాపం నుండి ఉపశమనం పొందేందుకు ఒక్కరికి 12 డ్రింక్స్ చొప్పున పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్న అన్నదాతలను ఆదుకునేందుకు, పేద కుటుంబాల పిల్లలు ఆర్థిక ఇబ్బందులు కారణంగా చదువు ఆపిన వారికి తోడ్పాటునందించి చదివించడం, వైద్యం చేయించుకో లేని వారికి ఫౌండేషన్ ద్వారా వైద్యం అందించాలనేది మన సేవక్ ఫౌండేషన్ ముఖ్యఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో బొమ్మారెడ్డి రామిరెడ్డి, మామిళ్ళపల్లి నాగ సుబ్బారావు, చాగంటిపాటి రమేష్ బాబు, దండిబోయిన నాగలక్ష్మి, చాగంటిపాటి లక్ష్మి సుకన్య పాల్గొని నిర్వహించారు.



ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందిస్తున్న దృశ్యం

టిడ్కో ఇళ్లు సందర్శన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం నగర పరిధిలోని 432 మంది టిడ్కో గృహాల లబ్ధిదారులకు ఉగాది రోజున వారి చేతికి తాళాలు అందిస్తామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సోమవారం మంత్రి మచిలీపట్నం నగర పరిధిలోని గోసంఘంలోని టిడ్కో గృహ సముదాయాలను సందర్శించారు. గోసంఘం టిడ్కో గృహ సముదాయాల వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలకు ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గోసంఘం టిడ్కో గృహ సముదాయాలలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, ఇతర మౌలిక వసతులను కల్పించామని, త్వరలో ఇక్కడ అంగన్వాడి కేంద్రం, పట్టణ ప్రాథమిక కేంద్రం, షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. టిడ్కో గృహాల ప్రాజెక్ట్ ఆఫీసర్ బి చిన్నోడు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి గోపి చంద్, బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ వేదిక నిర్మాణానికి విరాళాలు

ప్రజాశక్తి-గన్నవరం : స్థానిక పాత గన్నవరంలోని శ్రీలక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ వేదిక నిర్మాణానికి పలువురు సుమారు రూ. 2 లక్షలు విరాళాలు సోమవారం ఇచ్చారు. గన్నవరానికి చెందిన ఆళ్ల హేమచంద్రముఖర్జీ, రమా చౌదరి దంపతులు రూ. 50,116, విజయవాడకు చెం దిన కొసరాజు వెంకటేశ్వరరావు, ఉమాచౌదరి దంపతులు రూ. 50,116, హైదరాబాద్కు చెం దిన దుగ్గిరాల మాధవ రమేష్, లక్ష్మీ దంపతులు రూ.50,116, పునాదిపాడుకు చెందిన రమణ వరపు పూర్ణచందరరావు రూ. 50 వేలు ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు జాస్తి శ్రీధర్ మాట్లాడుతూ భక్తులం దరి సహాయ, సహకారాలతో శ్రీలక్ష్మీతిరుప తమ్మ కళ్యాణ వేదిక నిర్మాణాన్ని పూర్తిచేసినట్లు తెలిపారు. ఈ నెల 26వ తేది ఉదయం 10.35 గంటలకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చేతుల మీదుగా కళ్యాణ వేదికను ప్రారంభిస్తు న్నట్లు చెప్పారు.

పేట మున్సిపల్ కౌన్సిల్లో రసాభాస

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : అనధికార లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని వైసిపి కౌన్సిలర్ వట్టెం మనోహర్ కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ పోడియం ముందు వైస్ చైర్మన్ హఫీజున్నీసా, కో ఆప్షన్ సభ్యురాలు బషీరున్నీసాతో కలిసి బైఠాయింపు బైఠాయించారు. పట్టణంలోని మునిసిపల్ కౌన్సిల్ సమావేశం సోమవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఐదో వర్డ్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ పట్టణంలో మున్సిపల్ పరిధిలో అనధికారికంగా లేఅవుట్లు వేస్తూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారని ఈ విషయంపై అనేకసార్లు తెలియజేసినప్పటికీ పట్టించుకున్న దాఖలు లేవంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ చైర్మన్ ముందు బైటాయించి నిరసన తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని చైర్మన్ రాఘవేంద్ర, కమిషనర్ రామ్మోహన్ తెలిపారు. దీనిపై తనకు లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వాలని కోరారు. చైర్మన్ పోడియం మందు బైఠాయింపుపై టిడిపి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ స్థానాల్లో కూర్చుంటేనే సమాధానం ఇవ్వాలన్న టిడిపి కౌన్సిలర్ పట్టుపట్టారు. ఐదేళ్లలో ఎందుకు ప్రశ్నించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిల్ సమావేశం నుంచి బైఠాయించి నిరసన తెలిపిన సభ్యులను సస్పెండ్ చేయాలని టిడిపి సభ్యులు డిమాండ్ చేశారు. శ్రీరామ రాజగోపాల్ రాష్ట్ర ప్రభుత్వ జీవో ఇచ్చేదాకా ఓపిక పట్టాలని తెలపడంతో వైసిపి కౌన్సిలర్లు నిరసన నిర్మించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

నందిగామ మున్సిపాలిటీ బడ్జెట్ రూ. 79 లక్షలు

ప్రజాశక్తి - నందిగామ : 2025 - 26 సంవత్సరానికి నందిగామ మున్సిపాలిటీ బడ్జెట్ రూ.79 లక్షలు అని నందిగామ మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణ కుమారి, కమిషనర్ రమణబాబు పేర్కొన్నారు. నందిగామ బాబు జగజీవన్ రామ్ హాల్‌లో సోమవారం నందిగామ మునిసిపల్ బడ్జెట్ సమావేశం జరిగింది. మునిసిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కమిషనర్ రమణబాబు, కూటమి కౌన్సిలర్లతో కలిసి ఎపి ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2025 - 26 సంవత్సరానికి మున్సిపల్ ఆదాయం 12 కోట్ల 84 లక్షలుగా చూపించారు. సాధారణ ఖర్చులు 12 కోట్ల ఐదు లక్షలగా పేర్కొనగా మిగులు మొత్తం రూ.79 లక్షలుగా చూపిస్తూ బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో పాటు 2024 - 25 సంవత్సరానికి సవరించిన బడ్జెట్ అంచనాలను కౌన్సిల్లో పెట్టగా సభ్యులు ఆమోదించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే, తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నందిగామ పట్టణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలలోనే ఐదు కోట్ల రూపాయల కేటాయించామన్నారు. ఈ నిధులతో సిమెంట్ రోడ్లు, డ్రైన్లు నిర్మించినట్లు చెప్పారు. దీంతో పాటు తాగునీటి సమస్యకు నిధులు కేటాయించగా చాలావరకు పనులు జరిగాయని చెప్పారు. పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. నందిగామకు గత టిడిపి ప్రభుత్వ హయాంలో శాశ్వతం మంచినీటి పథకానికి 86 కోట్ల రూపాయలు మంజూరయ్యాని తెలిపారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఈ పనులు ప్రారంభించకపోవడం వల్ల పథకం రద్దయిందని తెలిపారు. తిరిగి కుటమి ప్రభుత్వం రాగానే 89 కోట్లతో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపగా వెంటనే ఆమోదించారని తెలిపారు. నందిగామ మున్సిపల్ ఎఇ ఫణి కుమార్, కౌన్సిలర్ లు పాల్గొన్నారు. నందిగామలో టిడ్కో ఇళ్లను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామని ఎంఎల్ఎ సౌమ్య తెలిపారు. జి ప్లస్ త్రీ ఇళ్ల కు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని వినతులు


పెనమలూరు ఎంఎల్ఏ బోడే ప్రసాద్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం


మొవ్వ మండలంలో...


బంటుమిల్లి మండలంలో..

ప్రజాచైతన్య యాత్రలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు సోమవారం మండల పరిధిలోని ఆయా సచివాలయాలు, తహసీల్దార్ కార్యాలయాల్లో అధికారులకు వినతులు అందించారు.

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో డ్రైనేజీ నీరు పారుదల లేక దుర్గంధం వెదజల్లుతూ ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందని సిపిఎం మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు అన్నారు. ప్రజా చైతన్య యాత్రలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం సచివాలయంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పులి శ్రీనివాస రావు, పద్దు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : బంటుమిల్లి, ఆముదలపల్లి, నాగేశ్వరావు పేట గ్రామ సచివాలయ పరిధిలో స్థానిక సమస్యలపై నాయకులు అర్జీలు అందించారు. బంటుమిల్లి జగనన్న కాలనీలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, రోడ్లు, డ్రైనేజీలు, మంచినీరు కరెంటు సమస్యలు పరిష్కారం చేయాలని అర్జీ అందించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు పరుచూరి ధనశ్రీ, సిపిఎం బంటుమిల్లి మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు లంకదాసుల అజయ్ గౌస్, నాగిశెట్టి కృష్ణ, వంగల రాజు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మొవ్వ** : మొవ్వ తాహసిల్దార్ మస్తాన్‌కు బట్లపెనుమర్రులో సాగు భూములకు పట్టాలు ఇప్పించాలని నాయకులు అర్జీలు అందించారు. అలాగే పెదపూడి గ్రామంలో దళితపేటలో శ్మశాన వాటికకు రోడ్డు వేయాలని, గ్రామంలో డ్రైనేజీ సదుపాయం కల్పించాలని, అవిరి పూడి గ్రామంలో మల్లా వారి పంట కాలువ తూములు పునరుద్ధరించాలని కోరారు. మొవ్వ మండల కార్యదర్శి శీలం నారాయణరావు, బత్తిన రామచంద్రరావు, కొడాలి శ్రీనివాసరావు, మాదాసు నాగులు, అయినంపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఘంటసాల** : ఘంటసాల మండలంలో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఎం నేతలు సోమవారం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఘంటసాల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ దళితవాడలో స్మశానానికి భూమి లేదని, మురుగు కాలువ ఒడ్డునే దహన కార్యక్రమాలు జరుపుకుంటున్నారని, దానికి కూడా దారి లేక మతదేహాలను తీసుకెళ్లటానికి నానా అవస్థలు పడుతున్నారని తాసిల్దార్ బి.విజయ ప్రసాద్ కి వినతి పత్రం అందించారు. సీపీఎం మండల అధ్యక్షులు మేడంకి వెంకటేశ్వరరావు, వాకా రామచంద్రరావు, భలే రమేష్, భలే కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : ప్రజా చైతన్య యాత్రలో భాగంగా కంకిపాడు మండలంలోని కంకిపాడు, ఉప్పులూరు, ప్రొద్దుటూరు, కుందేరు, మద్దూరు గ్రామాలలో ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయా గ్రామ సచివాలయాల్లో అర్జీలు అందించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రంగారావు, సిపిఎం మండల కార్యదర్శి టీ నరేష్, సిపిఎం మండల కమిటీ సభ్యులు సిహెచ్ శ్రీహరి, వి శివశంకర్ పాల్గొన్నారు. అలాగే ప్రజా చైతన్య యాత్రలో వచ్చిన సమస్యలను స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్, తాడిగడప మున్సిపల్ కమిషనర్ దృష్టికి సిపిఎం నాయకులు తీసుకెళ్లారు. ఈసందర్భంగా పెనమలూరు మండలం సిపిఎం కార్యదర్శి కాసీం మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల నుంచి నీటి పన్నులు వసూలు చేయకుండా ఒకేసారి 5000 రూపాయలు కట్టమని నోటీసులు ఇవ్వడం దారుణమని అన్నారు. సమస్యలు అన్ని పరిష్కరిస్తామని ఎంఎల్ఎ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పెనమలూరు మండలం కార్య దర్శి ఉప్పాడ త్రిమూర్తులు, యనమలకుదురు సిపిఎం శాఖ కార్యదర్శి బాబు, కానూరు సిపిఎం శాఖ కార్యదర్శి మాదు నాగేశ్వరరావు, తాడిగడప సిపిఎం శాఖ కార్యదర్శి పుసులూరి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : ప్రజా చైతన్య యాత్రలో సేకరించిన ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సచివాలయాలలో సోమవారం ఆయా గ్రామాలకు చెందిన సిపిఎం కార్యకర్తలు అర్జీలు సమర్పించారు. మండల పరిధిలోని వెలివోలు గ్రామస్తులు యార్లగడ్డ సచివాలయంలోనూ, నాదెళ్ల వారి పాలెం సమస్యలను మండల కమిటీ సభ్యులు మేడిపల్లి వెంకటేశ్వరరావు నడకుదురు సచివాలయం లోనూ, మండల కమిటీ సభ్యులు బండారు కోటేశ్వరరావు నేతృత్వంలో లక్ష్మీపురం పంచాయతీ సచివాలయంలో చల్లపల్లి సచివాలయం 2 కార్యదర్శి తిరుమలేశ్వరరావుకు మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్ ఖాదీముల్లా, బళ్ల వెంకటేశ్వరరావు, పెయింటర్ బాబు, సిపిఎం నాయకులు వెనిగళ్ల వసంతరావులు అర్జీలు సమర్పించారు.



నిత్యావసరాలు పంపిణీ

పెనమలూరు : తాడిగడప పురపాలక సంఘం కానూరు సర్కిల్ 31వ వార్డులో 100 మంది మహిళలకు నిత్యావసర సరుకులను వైఎస్సార్సీపీ మైనారిటీ నాయకులు మొహమ్మద్ సిద్దిక్ సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇచ్చినట్టు గానే ఈసంవత్సరం కూడా రంజాన్ తోఫా అందజేసినట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన తాడిగడప పురపాలక సంఘం అధ్యక్షులు వేమూరి బాలకృష్ణ మాట్లాడుతూ సిద్దిక్‌ని ఆదర్శం గా తీసుకొని ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా పేదలకు సహాయం చేయాలన్నారు. పెద్దలు అబ్దుల్ అల్లాం తదితరులు పాల్గొన్నారు.

విలేజ్ సర్వేయర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా జిల్లా (విశాప్) విలేజ్ సర్వేయర్స్ అసోసియేషన్ నూతన కమిటీని మచిలీపట్నం లోని ఎస్ ఎన్ ఆర్ రెసిడెన్సీ సోమవారం ఎన్నుకున్నారు.అసోసియేషన్ స్టేట్ కోఆర్డినేటర్ గా ఎం మనోజ్ (సురంపల్లి విలేజ్ గన్నవరం మండలం) జిల్లా ప్రెసిడెంట్ గా గరిక ముక్కు రఘు (తాళ్లపాలెం విలేజ్ మచిలీపట్నం మండలం)చ వైస్ ప్రెసిడెంట్ గా గొల్ల సౌందర్య (ఆకునూరు విలేజ్ ఉయ్యూరు మండలం),సెక్రటరీగా గుమ్మడి కోటేశ్వరరావు (డోకిపర్రు విలేజ్ గుడ్లవల్లేరు మండలం) జాయింట్ సెక్రటరీగా బి కృష్ణ చైతన్య (సాతులూరు విలేజ్ బంటుమిల్లి మండలం), ట్రెజరర్ లుగా కె కృష్ణమోహన్ జామి (గొల్లపల్లి పామర్రు మండలం), బొమ్మిడి లక్ష్మణ్ బాబు (వి కొత్తపాలెం విలేజ్, కోడూరు మండలం) సుమయ్య భాను (జనార్ధనపురం విలేజ్ నందివాడ మండలం) నూతన కమిటీగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని సన్మానించారు.

డాక్టర్ శ్రీహరి పేరు ఎత్తితే ఎందుకు ఉలికిపాటు : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో ఐదేళ్ళ క్రితం హత్యకు గురైన ప్రముఖ వైద్యులు డాక్టర్ కోట శ్రీహరి రావు పేరు ఎత్తగానే మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఎందుకు ఉలికి పడుతున్నారని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ప్రశ్నించారు. సోమవారం మండల పరిధిలోని పులిగడ్డలో ఆయన మీడియాతో మాట్లా డుతూ గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుము కున్నట్లుగా రమేష్ బాబు వైఖరి ఉందన్నారు. అవనిగడ్డలో డాక్టర్ హత్య జరిగిన నాటి నుంచి నేటి వరకు తాను మాట్లాడిన ప్రతిసారి హత్య ఎవరు చేశారో తేల్చాలని మాత్రమే డిమాండ్ చేశానని అన్నారు. సాగర సంగమ తీరం పర్యాటక ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగి ఉన్నప్పటికీ అటవీశాఖ అధికారులు సంఘము క్షేత్రంలో పవిత్ర స్నానాలకు అను మతి ఇవ్వకపోవడంతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా

ప్రజాశక్తి గుడ్లవల్లేరు : ఇళ్ల స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం గుడ్లవల్లేరు గ్రామ శాఖ, గుడ్లవల్లేరు గ్రామ అభివద్ధి కమిటీ ల ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు సచివాలయం -2 సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ అర్హులైన వారికి 3 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, జగనన్న కాలనీ లో పట్టాలిచిన వారికి స్థలం చూపించి ఆ స్థలాన్ని గోతులు పూడ్చి, వారికి వెంటనే పొజిషన్ సర్టిఫికెట్ చూపించాలని నినాదాలు ఇచ్చారు. అనంతరం సచివాలయ అధికారులకు వినతిపత్రం అందించారు. సిపిఎం గుడ్లవల్లేరు నాయకులు బివి శ్రీనివాసరావు ,సిపిఎం సభ్యులు మేకల ఏసురత్నం, ఆరేపల్లి రమాదేవి, రాజులపాటి శైలజ, నాగమణి పాల్గొన్నారు

ఆటోనగర్‌లో సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ ఆటోనగర్‌లో అనేక సమస్యలు ఉన్నాయని వెంటనే సమస్యలను పరిష్కరిం చాలని సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తమ్మిశెట్టి లక్ష్మణరావు డిమాండ్ చేశారు. సోమవారం ఆటోనగర్‌లో ఉన్న సమస్యలు పరిష్కరిం చాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఆటోనగర్‌లో తాగునీరు ఏర్పాటు చేయాలని, బహిర్ భూమి సమస్యకు సులభ్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలని, దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఆటోనగర్‌ని పరిశు భ్రంగా ఉంచాలని 20వ వార్డు సచివాలయం అడ్మిన్ స్టేషన్ అధికారికి వినతి పత్రం అందజేశారు. సిపిఎం సభ్యులు అబ్దుల్ కుద్దుస్, ఎస్.కె మొహిద్దీన్ భాష, రెడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





తాగునీటి సమస్య పరిష్కరించాలని సిపిఎం ధర్నా

ప్రజాశక్తి - గుడివాడ : మల్లాయి పాలెం పరిధిలోని శ్రీకాళహస్తి కాలనీకి గత రెండు దశాబ్దాల నుంచి తాగునీరు గాని రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు గాని లేకపోవడం ప్రభుత్వాల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని సిపిఎం గుడివాడ పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి అన్నారు. సోమవారం శ్రీకాళహస్తి కాలనీలో సమ స్యల పరిష్కారం కోసం ఆందోళన నిర్వహించారు. సిపిఎం నాయకులు ఆర్ కొండ, ఎల్ సురేంద్ర, పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం : శ్రీకాళహస్తి కాలనీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సోమవారం గుడివాడ రూరల్ మండలం శ్రీకాళహస్తి కాలనీలో ప్రజలు తాగునీటి సమస్యను ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ శ్రీకాళహస్తి కాలనీలో ప్రజలకు ఇంటింటికి పైప్‌లైన్ నెల రోజులలో ఏర్పాటు చేసి తాగునీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బివై విష్ణుప్రసాద్, రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, ఆర్.ఐ. నాగబాబు, పాల్గొన్నారు.

ఎపిపిఎస్‌సి పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలి :డిఆర్ఓ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఈనెల 25 నుండి 27వ తేదీ వరకు ఏపీపీఎస్సీ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం డిఆర్ఓ కలెక్టరేట్లోని వారి చాంబర్లో ఏపీపీఎస్సీ పరీక్షల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ పరీక్షలను ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పక్కాగా నిర్వహించాలన్నారు. మచిలీపట్నం, కంకిపాడు, పెనమలూరు మండలాల డిప్యూటీ తహసిల్దార్లు పరీక్షలు సజావుగా జరిగేలా పర్యవేక్షించాలన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి వెండి వస్తువులు బహూకరణ

ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి భక్తులు సోమవారం వెండి వస్తువులు బహుకరించారు. చెన్నైకు చెందిన బి.రంగ రామానుజం స్వామికి భక్తితో వెండి చటారి 440 గ్రాములు, వెండి వేలాయుధం 532 గ్రాములు, వెండి చిన్న బిందె 125 గ్రాములు (సుమారుగా 1,20,000 రూపాయలు) విలువగల వెండి వస్తువులు కానుకగా ఆలయ అధికారులు అచ్యుత మధుసూదన్ రావుకి అందించారు. దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆల య మర్యాదలతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు.

నిత్య అన్నదాన పథకానికి విరాళం : మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి సోమవారం విరాళాలు వెల్లువెత్తాయి. విజయవాడ వాస్తవ్యులు మాలెంపాటి


వెండి కిరీటం అందిస్తున్న దృశ్యం

రామకృష్ణయ్య సీతాలక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు శ్రీ స్వామివారి శాశ్వత అన్నదాన పథకానికి లక్ష రూపాయలు విరాళంగా ఆలయ అధికారులు అచ్యుత మధుసూదన్ రావు, మత్తి రామకృష్ణకు అందజేశారు. దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఆలయ మర్యాదలతో సత్కరించారు.

వ్యర్థాలశ్రీఖ చెత్త సంపద కేంద్రాలకు తరలించాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : తడి,పొడి చెత్త ప్లాస్టిక్ వ్యర్థాలను వేర్వేరుగా గుర్తించి ఎప్పటికప్పుడు సంపద కేంద్రాలకు తరలించాలని పమిడిముక్కల మండల అభివృద్ధి అధికారి డి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం ఆయన తన కార్యాల యంలో మాట్లాడుతూ ఉదయం 6 గంటల నుండి గ్రామాలలో పారిశుధ్య పనులు ప్రారంభంతున్నాయని అన్నారు. గురజాడ, తాడంకి, లంకపల్లి, కృష్ణాపురం అన్ని గ్రామ పంచాయ తీల్లో తడి, పొడి చెత్తను వేరు చేస్తున్నారన్నారు. జాతీయ ఉపాధి హామీ పనులు మంటాడ, హనుమంతపురం, వీరంకి తదితర గ్రామాల్లో జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం వేసవి దృష్ట్యా తాగునీరు సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో కార్యదర్శులు తాళ్లూరి వెంకటరమణ, లక్ష్మీ, భవానీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళనలో పాల్గొన్న ఎన్‌సిహెచ్, మహేష్, స్థానికులు

జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో కొండపల్లి – ఈలప్రోలు రోడ్డులో గల జగనన్న కాలనీలో రోడ్లు, మంచినీరు, డ్రైనేజీ , హాస్పిటల్, బస్ స్టాప్ లాంటి మౌళిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో జిల్లా మినరల్ ఫౌండేషన్ నిధుల ద్వారా కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులు చొరవ తీసుకోవాలని సిపిఎం కొండపల్లి పట్టణ కార్యదర్శి ఎం.మహేష్ డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు ఎల్ పార్వతి, సిపిఎం నాయకులు నాయకులు పాటల శ్రీను, శివ కోటేశ్వరరావు, రమణమ్మ, ఎస్ ఎఫ్ఐనాయకులు కుశల్ కుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు.

తిరువూరు చైర్ పర్సన్ గత్తం రాజీనామా

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయి తన పదవికి రాజీనామా చేశారు. ఆమె రాజీనామా పత్రాన్ని వైసిపి తిరువూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ నల్లగట్ల స్వామిదాస్‌కు కస్తూరి బాయి భర్త నాగేశ్వరరావు సోమవారం అందజేశారు. మొత్తం 20 మంది కౌన్సిల్ వార్డులు ఉండగా 17 మంది వైసిపి కౌన్సిలర్లు ఉన్నారు. ఈ 17 మంది కౌన్సిలర్లు ఇటీవల స్వామిదాస్‌తో కలిసి తాడేపల్లిలో జగన్ కలిసి ఒప్పందం ప్రకారం రెండున్నర సంవత్సరాల తర్వాత మోదుగు ప్రసాద్ చైర్మన్ అవాల్సి ఉండగా కస్తూరిబాయ్ రాజీనామా చేయటం లేదని జగన్ దృష్టికి ప్రసాదు వర్గీయులు తీసుకెళ్లారు. దీనితో కస్తూరి బాయిని రాజీనామా చేయమని అధినేత జగన్ చెప్పడంతో ఆమె చైర్మన్ పదవికి రాజీనామా చేశారు.

గెస్ట్ లెక్చర్ సిరీస్ ప్రారంభం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు శ్రీవాహిణి ఇంజనీరింగ్ కాలేజీలో గెస్ట్ లెక్చర్ సిరీస్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ నాగేంద్రబాబు సోమవారం ప్రారంభించారు. ప్రథమ సంవత్సర బీటెక్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న గెస్ట్ లెక్చర్ సిరీస్‌ను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. నేటి మారుతున్న ప్రపంచంలో విద్యార్థులు కేవలం సాంకేతిక విజ్ఞానం మాత్రమే కాకుండా, కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా అవసరం అన్నారు. వివిఐటి యూనివర్శిటీకి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ వెలివెంటి పావెల్ ఉపన్యాసకులుగా హాజరై కమ్యూనికేషన్ స్కిల్స్ ఎలా అభివృద్ధి చేసుకోవాలో తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ అకాడమిక్ డాక్టర్ కె.కిరణ్ కుమార్, ఆంగ్ల విభాగ అధ్యాపకులు వి.జె.మోజెస్, తదితరులు పాల్గొన్నారు.

బిడ్డతో సహా బావిలో దూకిన తల్లి మృతిచెందిన పసికందు

ప్రజాశక్తి - వత్సవాయి : కుటుంబ కలహాలతో బిడ్డతో సహా తల్లి బావిలో దూకగా బిడ్డ మృతిచెందిన ఘటన మండలంలోని కన్నెవీడు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... కన్నెవీడు గ్రామానికి చెందిన కొత్తపల్లి నరసింహారావు రెండో కుమారుడైన కొత్తపల్లి లక్ష్మణరావు తెలంగాణ రాష్ట్రం భద్రాది కొత్తగూడెం జిల్లా, సత్తుపల్లి గ్రామంలో ఓ ప్రైవేట్ పామాయిల్ కంపెనీలో పని చేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం భార్యా బిడ్డను తీసుకొని కన్నె వీడు గ్రామానికి వచ్చారు. కుటుంబ కలహాల నేపథ్యంలో లక్ష్మణరావు భార్య మూడు సంవత్సరాల పసిబిడ్డను తీసుకొని ఆదివారం అర్ధరాత్రి సమయంలో బావిలోకి దూకింది. అర్ధరాత్రి లక్ష్మణరావు భార్య ఇంట్లో లేకపోవడంతో పరిసర ప్రాంతాలను పరిశీలించి బావులు వెతకగా బావిలో కనిపించిన వారిని తాళ్ల సహాయంతో బయటకు లాగారు. బిడ్డ మృతిచెందగా తల్లి బ్రతికేఉంది.

క్షయ రహిత జిల్లాకు కృషి : డాక్టర్ ఉషారాణి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : క్షయ వ్యాధి రోగులను గుర్తించి చికిత్సతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించి వ్యాధిని నివారించడం ద్వారా క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా.జె.ఉషారాణి తెలిపారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జిల్లా క్షయ వ్యాధి నివారణ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా.జె. ఉషారాణి, డియం అండ్ హెచ్‌వో డా.యం. సుహాసిని, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎ.వెంకటేశ్వరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జె.ఉషారాణి మట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 10 చికిత్స కేంద్రాల ద్వారా 70 వేల 947 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. గత ఏడాది 6,404 క్షయవ్యాధిగ్రస్తులకు, ఈఏడాది ఇప్పటివరకు 1,324 మంది రోగులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. నిక్షయ్ పోషన్ యోజన పథకం ద్వారా వ్యాధిగ్రస్తులకు ప్రతి నెల రూ.500లతో పాటు పౌష్టికాహారం, మందులు అందిస్తున్నామన్నారు. రోగులకు అందించే 500 రూపాయలను మొత్తాన్ని ఈ నెల నుండి ప్రభుత్వం రూ.వెయ్యికి పెంచిందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. యం. సుహాసిని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నర్సంగ్ కళాశాల, డాక్టర్ రమేష్ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు క్షయ వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రదర్శించిన కళా రూపాలు, రంగవల్లులు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అవగాహన ర్యాలీలో జిల్లా మలేరియా అధికారి డా. మోతిబాబు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. శరత్, ప్రభుత్వ ఆసుపత్రి పల్మనాలజీ డిపార్టిమెంట్ హెచ్‌వోడి డా. సుధీనా, డా. శిరీష, డిప్యూటీ ఆర్‌యంవో డా.శోభారాణి, క్షయ వ్యాధి నివారణ అధికారులు, సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, పాత ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

26న ఇన్‌కెండో-2కె25 మెగా ఈవెంట్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు పీబీ సిద్ధార్థ డిగ్రీ కళాశాలలోని కామర్స్ విభాగం ఆధ్వర్యంలో గడచిన 15ఏళ్ళుగా నిర్వహిస్తున్న ఇన్‌కెండో–2కె25 మెగా ఈవెంట్‌ను ఈ నెల 26న సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో సోమవారం ఉదయం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌కెండో–2కె25 మెగా ఈవెంట్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మేకా రమేష్ మాట్లాడుతూ, ఇన్‌కెండో ఈవెంట్‌లో భాగంగా కామర్స్ విద్యార్థులకు క్విజ్, దళాల్ స్ట్రీట్, ఫైనాన్షియల్ ఎనలిస్ట్, యాడ్ మేడ్, డ్యాన్స్ టు ట్రిబ్యూట్, మిస్టర్ అండ్ మిస్ ఇన్‌కెండో, ఇన్‌కెండో ప్రీమియర్ లీగ్ వంటి 8 అంశాల్లో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈవెంట్‌కు రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళాశాలల నుంచి 500కిపైగా విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు.



సిఎంఎ విద్యార్థులకు సర్టిఫికెట్లు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా విజయవాడ చాప్టర్ సిఎంఎ స్టూడెంట్ కాన్వొకేషన్ వేడుకలు సోమవారం సాయంత్రం నగరంలో ఘనంగా జరిగాయి. పటమట రఘు రామ వేదికలో జరిగిన కార్యక్రమంలో సిఎంఎ ఫైనల్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు శాసన సభ్యులు గద్దె రామమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని సర్టిఫికెట్లు, మెమోంటో లను అందచేశారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ సి ఎం ఎ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ది ఇన్స్టిట్యూట్ అఫ్ కాస్ట్ అకౌంటెంట్ ఆఫ్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు పి.వినయ్ రంజాన్ మాట్లాడుతూ కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంటెన్సీ కోర్సు పూర్తి చేసిన వారికి దేశ, విదేశాలలో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు సుంకర పాపారావు, సదరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ సభ్యులు విశ్వనాథ్ భట్ట్, పాండురంగారావు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా డాక్టర్ సూర్యదేవర

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : వైద్య రంగంలో విశేష సేవలందించిన డాక్టర్ సూర్యదేవర కేశవరావు బాబు ప్రతిష్టాత్మకమైన పదవికి ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా ఆయనను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్ర విశ్వ విద్యాలయం నుంచి ఎంబీబీఎస్ పూర్తి చేసిన డాక్టర్ కేశవరావుబాబు.. మధుమేహ చికిత్సా నిపుణులుగా విశిష్ట ఖ్యాతి గడించారు. మధుమేహం, రక్తపోటుకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలుగు భాషలో పలు రచనలు చేసి, వైద్య పరిశోధనల్లోనూ తనదైన ముద్ర వేసుకున్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ఓడీపీ ప్రాజెక్టు వైద్యాధికారిగా, వీఎంసీ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసరుగా, వీఎంసీ స్కూల్ హెల్త్ ప్రాజెక్ట్ హెల్త్ ఆఫీసరుగా సేవలందించారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - భవానీపురం : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాసుద్దీన్ ఐజా ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం వేలాది మందికి ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. భవానిపురం లోని మసీద్ ఏ రాజా వీధిలో జరిగిన ఈ కార్యక్రమంలో వేలాది మంది ముస్లిం సోదరులు రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ ఇఫ్తార్ విందును ప్రారంభించారు. ఈ సందర్భంగా జలీల్ ఖాన్ మాట్లాడారు.

ఉత్సాహంగా చెస్ పోటీలు



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కానురులోని స్కాట్ స్ప్రెన్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు జరిగిన రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ పోటీలకు గాను రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి 281 మంది క్రీడాకారులు పాల్గొనగా ఏడు రౌండ్స్ గా పోటీలు నిర్వహించినట్లు ఎస్.ఆర్.ఆర్.చెస్ కోచింగ్ అకాడమీ అధ్యక్షులు జె.సౌజన్య తెలిపారు. ఈ సందర్భంగా విజేతల వివరాలను స్కాట్ స్ప్రెన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ చలసాని ప్రతిమ తెలిపారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎస్. ఆర్. ఆర్.చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ పి.రేణుక, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ,కష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ ఎన్. ఎం.ఫణి కుమార్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. **విజేతలు..** ఓపెన్ కేటగిరీలో డి.దవేశ్, డి.లక్ష్మణరావు, కె.రవి కుమార్, వి.అభిరామ్, హర్షిత సాయి వరుసగా మొదటి ఐదు స్థానాలు సాధించారు. **అండర్ -7 ..** కె.సుప్రహాత్, విఘ్నేష్ గుప్తా, గీతంస్ నందన్ మొదటి మూడు స్థానాలు సాధించారు. బాలికల విభాగంలో శ్రీవల్లి ఐశ్వర్య, ఐ.ప్రీతిక, నిహార వందన మొదటి మూడు స్థానాలు సాధించారు. **అండర్ -9.** బాలుర విభాగంలో ఏ.శ్రేయాస్, ప్రభంజనం నాయుడు, గిరిజ నందన్ మొదటి మూడు స్థానాలు. బాలికల విభాగంలో సత్య నెహర్షిత , జె.శ్రీవల్లి, కె .హర్షిత మొదటి మూడు స్థానాలు సాధించారు. **అండర్ -11 .** బాలుర విభాగంలో సెండెన్ సంవెడ్, డి. రోహన్, ఎస్.విక్రమ్ మొదటి మూడు స్థానాలు సాధించారు. బాలికల విభాగంలో పి.గీతిక, ఎన్.ధార్మిక దేవి, టీ.ప్రణీత మొదటి మూడు స్థానాలు సాధించారు. **అండర్ -13** .బాలుర విభాగంలో జి. అమోల్ దాస్, పి.జయ తేజ, ఈ.లలిత్ కౌశిక్, మొదటి మూడు స్థానాలు సాధించారు. బాలికల విభాగంలో ఎ.అక్షయ, ఎం.వర్శిత, జె.అలేఖ్య మొదటి మూడు స్థానాలు సాధించారు. **అండర్ -15.** బాలుర విభాగంలో కావూరి నవదీప్, వి. మనీష్, సుశాంత్ శర్మ మొదటి మూడు స్థానాలు సాధించారు. బాలికల విభాగంలో టి.లాస్య, టీ.తేజ అనుష, ఎం.గీతా మాధురి మొదటి మూడు స్థానాలు సాధించారు.

పదో తరగతి పరీక్షా కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ జిల్లా పరిషత్‌లో పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా పదో తరగతి పరీక్షల నిర్వహణకు, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో తాగునీటితో పాటు వైద్య శిబిరాన్ని పరిశీలించారు.

పేదలకు ఇళ్లపట్టాలివ్వాలని వినతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మున్సిపాలిటీ 18వ వార్డులో 23 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదల ఇళ్ల స్థలాలకు పట్టాలివ్వాలని సిపిఎం నందిగామ కార్యదర్శి కటారపు గోపాల్ డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి బాలకృష్ణకు అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ కార్యదర్శి కె.గోపాల్, జి గోపి నాయక్, జంగా దామోదర్, బచ్చలకూరి లాజర్, పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణకు ప్రత్యేక కమిటీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పట్టణానికి సంబంధించిన బాల్య వివాహాలు, సామాజిక దురాచారాలను అరికట్టేందుకు ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం 4లో జరిగిన సమావేశంలో కొండపల్లి మున్సిపాలిటీ ఐదో డివిజన్ కౌన్సిలర్ మొగిలి దయా పాల్గొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్, గ్రామ సచివాలయం స్టాఫ్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, అంగన్వాడీ టీచర్లు, ఎఎన్‌ఎంలు, సచివాలయానికి సంబంధించిన మహిళా పోలీసులు పాల్గొని ఈ కమిటీ తరపున ప్రజల్లో చైతన్యాన్ని కలిగించారు.

స్కాలర్‌షిప్ పంపిణీ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : సామాజిక భాధ్యతో మలబార్ అందిస్తున్న సేవలు అభినంధనీయమని సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. సోమవారం స్థానిక తుమ్మల పల్లి కళా క్షేత్రంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఆయన స్కాలర్ అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 60 వేల మందికి భోజనం ఏర్పాటు చేయడం స్ఫూర్తి దాయకని అన్నారు. .మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్ ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ శక్తివంతమైన సాధనం విద్య విద్యావకాశాలను విస్తతం చేయడం, జీవితాలను మార్చడం అనే మలబార్ గ్రూప్ యొక్క బలమైన నమ్మకానికి ప్రత్యక్ష నిదర్శనం మా స్కాలర్షిప్ ప్రోగ్రామ్. సమాజంలో యువతులకు ఉన్న అడ్డంకులను తొలగించడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే గద్దే రాం మోహన్ రావు,మలబార్ గోల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్సైజ్ దాడులు

ప్రజాశక్తి - విసన్నపేట : తిరువూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నవోదయం 2.0 లో భాగంగా సోమవారం దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. విస్సన్నపేట మండలం కలగర గ్రామానికి చెందిన వేముల ధనలక్ష్మి వద్ద (02) లీటర్ల సారా వేమిరెడ్డిపల్లి తండాకు చెందిన వదిత్య జాను అనే వ్యక్తి కొమ్మగిరి సంజీవరావుకు 01 లీటర్ సారా సరఫరా చేసినందుకు గతంలో కేసు నమోదు చేసి అరెస్టు కోర్టుకు రిమాండుకు పంపారు. నరసాపురం గ్రామానికి చెందిన పాత ముద్దాయి కాటూరి చెన్నారావు తహశీల్దార్ వద్ద బైండ్ ఓవర్అయ్యి, ఉల్లంఘించినందుకు విస్సన్నపేట తహశీల్దార్ రూ.25వేలు జరిమానా విధించినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.